కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 09, ఆగస్టు 2026 16 పేజీలు


2 లో..

కుంటను తలపిస్తున్న రోడ్డు

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి మండలం నక్కల పేట గ్రామంలో గాంధీ విగ్రహం సమీపన గల రోడ్డు చెడిపోయి, గుంతలు ఏర్పడగా, చిన్నపాటి వర్షానికే రోడ్డు కుంటను తలపిస్తుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు చెడిపోయి గుంతలు ఏర్పడగా చిన్నపాటి వర్షానికే



సాగునీటి ప్రాజెక్టుల పునరావాస పనులకు

నిధుల కొరత రానివ్వబోం

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

సచివాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం పునర్నిర్మాణం పనులకు నిధుల కొరత రానివ్వబోమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, అభివృద్ధి పనులపై ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ లతో పాటు ఉమ్మడి జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో విస్తృత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులకు


2 లో..


2 లో..

ఎల్బీనగర్ షాపుల వివాదం.. రాజకీయ రగడ!

కూల్చివేతలు కాదు.. అక్రమ నిర్మాణాల తొలగింపులు

12 షాపులకు రూ.38.40 లక్షలా?

బహిరంగ బోర్డుపై పేర్లు రాయండి

అక్రమాలకు అడ్డుకట్ట వేస్తే ఎమ్మెల్యేపై విమర్శలా?

దళారుల రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెబుతారు

కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మెంటం ఉదయరాజు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ఎల్బీనగర్‌లో షాపుల నిర్మాణాల తొలగింపు వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది. మున్సిపల్, సింగరేణి అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించడాన్ని కొందరు రాజకీయంగా వాడుకుంటున్నారని కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మెంటం ఉదయరాజు మండిపడ్డారు. కూల్చివేతలు..అంటూ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ.. అసలు అక్కడ జరిగింది అక్రమ నిర్మాణాల తొలగింపేనని స్పష్టం చేశారు.

రూ.38.40 లక్షల వ్యవహారం

ఏమిటి?

ఎల్బీనగర్‌లో 12 షాపులు నిర్మిస్తామని చెప్పి ఒక్కో షాపునకు రూ.3.20 లక్షల చొప్పున వసూలు చేశారనే ఆరోపణలు వస్తున్నాయని ఉదయరాజు తెలిపారు. మొత్తం రూ.38.40 లక్షలు వసూలు చేసినట్లు చెబుతున్న వారు.. ఆ డబ్బులు ఎవరి నుంచి తీసుకున్నారో బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. బాండ్ పేపర్లపై డబ్బులు తీసుకున్నట్లయితే 12 మంది లబ్ధిదారుల పేర్లను బహిరంగంగా ఏర్పాటు చేసిన బోర్డుపై రాయాలని సవాల్ చేశారు.



2 లో..

పంచాయతీలకు "షాక్"..!

గ్రామపంచాయతీలకు గుది బండగా విద్యుత్ బిల్లులు

కోనరావుపేటలో రూ.5కోట్ల 91లక్షల బకాయి బిల్లులు

నిధుల లేమితో చెల్లింపులలో జాప్యం

పారిశుద్ధం, వీధిదీపాలు, తాగునీటిపై ప్రభావం

అభివృద్ధి పనులకు అవరోధం

బకాయిలు చెల్లించమంటూ సర్పంచ్‌ల తీర్మాణం

ప్రత్యేక నిధులు విడుదల చేయాలని డిమాండ్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీలకు విద్యుత్ బకాయిల షాక్ తగులుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు విద్యుత్ బిల్లు కోసం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో బకాయిలు చెల్లించకపోవడంతో గుదిబండగా మారుతోంది. తద్వారా గ్రామాల్లో పారిశుద్ధం, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, పంచాయతీ కార్యక్రమాలు ఇతర అవసరాల కోసం వినియోగిస్తున్న విద్యుత్ బిల్లులు ప్రతియేటా పెరుగుతుండడంతో అదనపు భారంగా తయారైంది. గతంలో సర్పంచ్‌లు చేసిన

సాగునీటి ప్రాజెక్టుల పునరావాస పనులకు నిధుల కొరత రానివ్వబోం

మొదటి పేజీ తరువాయి..

సంబంధించిన భూసేకరణ ఎల్ఏ, పునరావాసం పునర్నిర్మాణం ఆర్ అండ్ ఆర్ కోసం 5000 కోట్ల రూపాయలు సమకూర్చేందుకు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారని వెల్లడించారు. అందులో భాగంగా ఇప్పటికే 2000 కోట్ల రూపాయలు విడుదలయ్యాయని, మిగిలిన 3000 కోట్ల రూపాయల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు. నిధుల కొరత కారణంగా పూర్తికి చేరువలో ఉన్న ఏ సాగునీటి ప్రాజెక్టు పనులు కూడా నిలిచిపోవడానికి వీల్లేదని అధికారులను గట్టిగా ఆదేశించారు. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధుల కోసం ఏ ప్రాజెక్టుకు ఎంత నిధులు కావాలో స్పష్టంగా పేర్కొంటూ వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అవసరమైన ఆర్థిక అనుమతులు, టోకెన్లు పొందడంలో ఎలాంటి జాప్యం చేయరాదని తెలిపారు. ఇంజినీరింగ్ పనులు కొనసాగుతుండగానే సాధ్యమైన ప్రాంతాల్లో భూసేకరణ, భూ యజమానులకు పరిహారం చెల్లింపు, నిర్వాసిత కుటుంబాల పునరావాస ప్రక్రియలను సమాంతరంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రక్రియల పేరుతో పనులు మరోసారి నిలిచిపోకుండా నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. మిడ్ మానేరు ఎడమ కాలువ మిగులు పనులను తక్షణమే పునఃప్రారంభిం చాలని, సుమారు నాలుగున్నరేళ్లుగా నిలిచిపోయిన పనులకు అడ్డంకిగా ఉన్న భూసంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. సవరించిన అంచనాలు సిద్ధం చేయడం, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, చట్టబద్ధ అనుమతుల సాధన వంటి అన్ని ప్రక్రియలను సమాంతరంగా పూర్తి చేయాలని చెప్పారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ప్రతిపాదించిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని, దీని ద్వారా కొత్తగా 10000 ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు కాకతీయ ప్రధాన కాలువలో డి 83 నుంచి డి 94 వరకు ఉన్న 2.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ధర్మపురి, చొప్పదండి, పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు ఈ పథకం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరనుందన్నారు. పత్తిపాక వద్ద 3 టీఎంసీలు లేదా 5 టీఎంసీల సామర్థంతో రిజర్వాయర్ నిర్మించే ప్రత్యామ్నాయాలను అధికారులు పరిశీలిస్తున్నారని, లైడార్ సర్వే, డేటా ప్రాసెసింగ్ ఇప్పటికే పూర్తయ్యాయని, బోర్‌హోల్ డ్రిల్లింగ్, ట్రయల్ పిట్స్, జియోటెక్నికల్ పరిశోధనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక రిజర్వాయర్ డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రతి సమస్యను యాక్షన్ పాయింట్ గా మార్చి, తదుపరి సమీక్ష నాటికి తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించిన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి రైతుల అందరికీ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సమావేశంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, అధికారులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ షాపుల వివాదం.. రాజకీయ రగడ!

మొదటి పేజీ తరువాయి..

అసలు బాధితులు ఎక్కడ?

అక్రమ నిర్మాణాల తొలగింపు సమయంలో నిజమైన బాధితులు ఎవరూ అధికారులను అడ్డుకోలేదని ఉదయరాజు అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు దళారులే బాధితుల పేరుతో ఆందోళనలు, ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఎల్బీనగర్ కూడలి విస్తరణ కోసం ఆర్జీలు ఇచ్చినవారే ఇప్పుడు కూల్చివేతలపై రాజకీయాలు చేయడం హాస్యాస్పదమన్నారు.

ఎమ్మెల్యేను టార్గెట్ చేయడమే లక్ష్యమా?

చిరు వ్యాపారులకు శాశ్వత దుకాణాలు కల్పించి వారి జీవనోపాధికి భరోసా కల్పించడంతోపాటు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రత్యేక జీవో కోసం ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, వేం నరేందర్‌రెడ్డి సహకారంతో ఈ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేస్తున్నారనే అక్కసుతో ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ దిగజారుడుతనమన్నారు.

అప్పుడు సింగరేణి భూములు కాపాడాలన్నారు.. ఇప్పుడు?...

గతంలో ఓ హోటల్ అక్రమ నిర్మాణాలపై ఇదే వర్గానికి చెందిన వారు ఎమ్మెల్యేను కలిసి సింగరేణి భూములను కాపాడాలని ఫిర్యాదు చేశారని ఉదయరాజు పేర్కొన్నారు. ఇప్పుడు తమ అక్రమ నిర్మాణాలను ప్రశ్నిస్తే విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎల్బీనగర్ షాపుల వ్యవహారంలో చిత్తశుద్ధి ఉంటే ముందుగా లబ్ధిదారుల వివరాలను బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.కూల్చివేతల పేరుతో రాజకీయ మనుగడ కోసం ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అక్రమ నిర్మాణాలకు సంబంధించిన ఆరోపణలపై సంబంధిత దళారులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నమిండ్ల ఎల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కోల సుమంత్, చరణ్, ప్రసంగి, దినేష్, బాధితులుగా పేర్కొన్న పూల భద్రయ్య, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు "షాక్"..!

మొదటి పేజీ తరువాయి..

పలు అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో గ్రామపంచాయతీల నిర్వహణ భారంగా మారింది. కోనరావుపేట మండలంలో గ్రామపంచాయతీల విద్యుత్ బకాయిల బిల్లులు రూ. 5.91లక్షల కోట్ల మేర బకాయిలు పడ్డాయి. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నిధులు ఆలస్యంగా విడుదల కావడం పంచాయతీలకు సొంత ఆదాయం తగ్గడంతో నిర్వహణ వ్యవహారాలు పెరిగి విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించకుండా బకాయిలు పడ్డారు. విద్యుత్ బకాయిల కారణంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇప్పటికే సర్పంచ్‌లు పదవి కాలం చేపట్టి నెలలు గడుస్తున్న నిధులు సక్రమంగా రాకపోవడంతో పలు అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. దీనికి తోడు విద్యుత్ బకాయిలు చెల్లించాలని సర్పంచ్‌లపై అదనపు భారం మోపడంతో లబోదిబోమంటున్నారు.విద్యుత్ బకాయిలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తే తప్ప విద్యుత్ బకాయిలు చెల్లించబోమని సర్పంచ్‌లందరూ ఎంపీడీవోకు వినితిపత్రం అందజేశారు. ఇప్పటికైన గ్రామపంచాయతీల బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలని సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు. ఇక మండలంలో ఎక్కువ విద్యుత్ బకాయిలు ఉన్న గ్రామపంచాయతీ కోనరావుపేట రూ. 62లక్షలు ఉండగా తక్కువ బకాయిలు ఉన్న గ్రామపంచాయతీగా మంగళ్లపల్లి రూ. 1.86లక్షలుగా ఉంది.బకాయిలు ఉన్న ఇలా..గ్రామపంచాయతీ..
బకాయి రూ.లలో1. బావుసాయిపేట 4,071,5272. ధర్మారం 3,656,8763. ఏగ్లాస్పూర్ 670,8354. కనగర్తి 2,094,4715.కొలనూర్ 1,685,7646. కోనరావుపేట 6,241,7097. కొండాపూర్ 2,101,9248.మల్కపేట 4,074,1689.మామిడిపల్లి 2,001, 10810. మంగళ్లపల్లి 186,32311. మరిమడ్ల 2,699,38812.మర్తనపేట 2,082,55113. నాగారం 552,61814. నిమ్మపల్లి 5,442,99415.నిజామాబాద్ 5,494,94916. పల్లిమక్త 1,530,70717. రామన్నపేట 774,77718. శివంగాళపల్లి 900,84719. సుద్దాల 2,762,75920. వట్టిమల్ల 1,893,02721.వేంకట్రావుపేట 2,934,44722. అజ్మీరా తండా 272,32123. గొల్లపల్లి వట్టిమల్ల 570,83724.జై సేవాలాల్ భూక్యరెడ్డితండా 1,036.80725. కమ్మరిపేట తండా 593,89326. గొల్లపల్లి కొలనూర్ 805,36827. గోవిందారావుపేట తండా 1,163,83728. జైసేవాలాల్ ఊరుతండా 899,797

మొత్తం 59,196,672

ఏళ్లగా పేరుకు పోయిన బకాయిలివి..
మంతెన గీతాంజలి, సర్పంచ్, వేంకట్రావుపేఏళ్లుగా పేరుకుపోయిన బకాయిలను ఎలా చెల్లించాగలుగుతాం. అరకొర ప్రభుత్వం విడుదలన చేసిన నిధులు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య, తాగునీటి ఇతర పనులకు వినియోగించడానికే నిధులు సరిపోవడం లేదు. ఏళ్లుగా పేరుకుపోయిన విద్యుత్ బకాయిలు చెల్లించలేం. ప్రభుత్వమే విద్యుత్ బకాయిలను చెల్లించాలి.అభివృద్ధి పనులకే సరిపోవడం లేదు.. మిర్యాలకర్ బాలాజీ, సర్పంచ్, ధర్మారంమా ఊరికి కరెంటు బిల్లు లక్షల రూపాయాల్లో ఉంది. ఆర్థిక సంఘం నిధులు గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగించడానికే సరిపడలేదు. ప్రభుత్వమే ప్రత్యేక నిధులు విడుదల చేసి పేరుకుపోయిన విద్యుత్ బకాయిలను చెల్లించాలి.

సకినాల రాజేశ్వరికి రాష్ట్రచేనేత అవార్డు



బచ్చన్నపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలానికి చెందిన యువచేనేత కళాకారిణి సకినాల రాజేశ్వరి ప్రతిష్ఠాత్మక కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రచేనేత అవార్డును అందుకున్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా రాజేశ్వరి అవార్డును స్వీకరించారు. చేనేత రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు రాజేశ్వరిని రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసింది. బచ్చన్నపేట ప్రాంతానికి చెందిన చేనేత కళాకారిణికి రాష్ట్రస్థాయి అవార్డు దక్కడంపట్ల స్థానికులు, చేనేత కార్మికులు హర్షం వ్యక్తంచేశారు. రాజేశ్వరికి పలువురు అభినందనలు తెలిపారు.

ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి



జనగామ, ఆగస్టు 8 ప్రభాతవార్త :

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నెలవారీ తనిఖీలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రతానమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో జనగామ ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి సర్పంచ్‌ల వినతి



రఘునాథపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలానికి చెందిన పలువురు సర్పంచులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం కలిసి గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామాల్లో గ్రామపంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, పారిశుద్ధం తదితర మౌళికవసతుల కల్పనకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. పంచాయతీ భవనాలులేని గ్రామాలకు భవనాలు మంజూరు చేయడంతో పాటు, అత్యవసర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.మండలంలోని అన్నిగ్రామాల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సర్పంచులు కోరారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరుచేసి ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించేందుకు సహకరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్, కునుంబాయి తండా సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్, బానోజీపేట సర్పంచ్ గైని శ్రీనివాస్, ఆంధ్రతండా సర్పంచ్ భూక్య శ్రీను, కోడూరు సర్పంచ్ లలిత సోమయ్య, గోవర్ధనగిరి సర్పంచ్ తోటకూర సదానందం, ఖీలాషాపూర్ సర్పంచ్ శాగా కవిత అశోక్, మేకలగట్టు సర్పంచ్ ఇల్లందుల రవి, శ్రీమన్నారాయణపురం సర్పంచ్ వెంకటేష్, మాదారం సర్పంచ్ సరిత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నేనున్నా.. అనుమతులు ఇప్పిస్తా' అన్న ఎమ్మెల్యే ఎక్కడ?

మాటలు ఒకలా.. అధికారుల చర్యలు మరోలా

ఉన్నాయంటూ సూర్య ధ్వజం

బాధితులకు దుకాణాలు ఇవ్వకపోతే ఎమ్మెల్యే క్యాంపు ఎదుటే మకాం

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా కార్పొరేటర్ మార్కపురి సూర్య

గోదావరిఖని, ప్రభాత వార్త:



ఎల్బీనగర్ షాపింగ్ కాంప్లెక్స్ వివాదం అధికార, రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది. అక్రమ నిర్మాణాలంటూ మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపట్టడం.. ఆ వెంటనే నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేవంటూ సింగరేణి అధికారులు నోటీసులు జారీ చేయడం ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతోంది. నిన్నటి వరకు ఆరు దుకాణాలు సక్రమంగా ఉన్నాయని, వాటికి అనుమతులు ఇప్పిస్తామని చెప్పిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని సీపీఐ ఫ్లోర్ లీడర్, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య ప్రశ్నించారు.

నిన్న 'సక్రమం'.. నేడు 'అనుమతుల్లేవు'

ఎల్బీనగర్‌లో నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్‌లో అక్రమంగా నిర్మించిన పిల్లర్లను మున్సిపల్ అధికారులు తొలగించారని సూర్య తెలిపారు. ఈ సందర్భంగా ఆరు షాపులు మాత్రమే నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని, వాటికి అవసరమైన అనుమతులు ఎమ్మెల్యే దగ్గరుండి ఇప్పిస్తారని చెప్పినట్లు పేర్కొన్నారు. అయితే ఈ హామీ ఇచ్చిన కొద్దిసేపటికే సింగరేణి అధికారులు రంగంలోకి దిగి కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు లేవంటూ పిల్లర్లకు నోటీసులు అంటించడం విరుద్ధంగా ఉందన్నారు.

ఎమ్మెల్యే హామీపై సూటి ప్రశ్నలు

'నేనున్నా.. కట్టుకోండి' అని చెప్పిన ఎమ్మెల్యే.. ఇప్పుడు అనుమతుల విషయంలో ఎందుకు స్పందించడం లేదని సూర్య నిలదీశారు. ప్రజలకు భరోసా ఇచ్చే ముందు నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? లేవా? అనే విషయాన్ని అధికారులతో ఎందుకు తేల్చలేదని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధుల మాటలను నమ్మి నిర్మాణాలు చేపట్టిన పేదలు ఇప్పుడు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

లబ్ధిదారుల జాబితా బయటపెట్టాలి

ఎల్బీనగర్ కాంప్లెక్స్‌లో లబ్ధిదారులకు మించి నిర్మాణాలు చేపట్టడం వల్లే కూల్చివేతలు జరిగాయని చెబుతున్నారని సూర్య అన్నారు. నిజంగా లబ్ధిదారుల కోసమే దుకాణాలు నిర్మిస్తుంటే వారి పేర్లు, కేటాయింపుల వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. అర్హులైన బాధితులు ఎవరు? అదనంగా నిర్మాణాలు చేపట్టినవారు ఎవరు? అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

దుకాణాలు దక్కేవరకు పోరాటం

41వ డివిజన్‌కు చెందిన బాధితుల్లో ఒక్కరికైనా దుకాణం కేటాయించకుండా అన్యాయం చేస్తే సహించబోనని సూర్య హెచ్చరించారు. బాధితుల తరఫున ఇప్పటికే స్పష్టమైన వైఖరి ప్రకటించామని, అవసరమైతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట టెంట్ వేసుకుని నిరసన చేపడతానని తెలిపారు. ఎల్బీనగర్ కాంప్లెక్స్ వ్యవహారంలో ఎమ్మెల్యే తన వైఖరిని స్పష్టం చేయడంతోపాటు సింగరేణి, మున్సిపల్ అధికారుల నుంచి నిర్మాణాల అనుమతులపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

టాస్క్‌ఫోర్స్ దాడుల్లో ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్

14,730 రూపాయల నగదు, 6 సెల్‌ఫోన్ల స్వాధీనం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: టాస్క్‌ఫోర్స్



దాడుల్లో ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. శనివారం అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దంపేట గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో, నార్కోటిక్/టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ధర్మాజీ లక్ష్మ ణ్, లాయిశెట్టి మహేష్, బంగారి నారాయణ, ఆదిచర్ల శివ సాయి, మెరుగు వెంకటస్వామి, మాచర్ల ఆకాష్, ఆసర్ల మల్లేష్ లను పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి నుంచి 14,730 రూపాయల నగదు, 52 పేకముక్కలు, 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు వెల్లడించారు.

రామాలయంలో నిద్రించిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి

గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే మనోహర్

భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: రామాలయంలో



నిద్రించిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే మనోహర్ తెలిపారు. శనివారం కృష్ణానగర్ గోదావరిఖనికి చెందిన ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ దాసరి నదానందం, తండ్రి పోశం, గుడిలో నిద్రించేందుకు 7.8.2026 రాత్రి గోదావరిఖని రామాలయానికి వెళ్లారు. మద్దెల పోసక్క దశదినకర్మ ముగిసిన అనంతరం ఆయన గుడికి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. 8.8.2026 తెల్లవారుజామున 2.30 గంటలకు ఎంత లేపినా లేవకపోవడంతో బంధువులు ఆయన కుమారుడికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. బంధువులు వచ్చి 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు సదానందం మరణించినట్లు నిర్ధారించారు. గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే మనోహర్ మాట్లాడుతూ మృతునికి భార్య దాసరి శారద, ఇద్దరు కుమారులు ఉన్నారని చెప్పారు. ఎస్సీ మాల సామాజికవర్గానికి చెందిన సదానందం మృతిపై భార్య దాసరి శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

దోపిడీ కేసులో నిందితుని అరెస్ట్

వృద్ధ మహిళపై దాడి చేసి దోపిడి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని శివాజీనగర్‌లో వృద్ధ మహిళపై దాడి చేసి బంగారు ఆభరణాలు దోచుకున్న ఘటనలో నిందితున్ని త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పూర్తి వివరాలు ఎలా ఉన్నాయి. శివాజీ నగర్ లో ఇంట్లో ఒంటరిగా ఉంటున్న మహిళను గమనించిన నిందితుడు శుక్రవారం మధ్యాహ్నం ముఖానికి మాస్కు ధరించి ఇంట్లోకి వెళ్లి మహిళపై దాడి చేసి బంగారు గొలుసు చెవి కమ్మలు దోచుకుని పారిపోయాడు. బాధిత మహిళా ప్రతిఘటించడంతో ఆమెపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. మహిళా అరుపులతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులకు కొంత సమాచారం లభ్యం కావడంతో ఆ దిశగా ప్రారంభించి నిందితుని కోసం వేట మొదలుపెట్టారు. దీనిలో భాగంగా నిందితుడు కిసాన్ నగర్ కు చెందిన



మునుగొండ మధుకర్ అలియాస్ మధు 42 గా గుర్తించారు. నేరం చేసిన అనంతరం మధుకర్ బంగారాన్ని తాకట్టుపెట్టి రెండు లక్షల 25 వేల రూపాయలు రుణం తీసుకున్నాడు. సాంకేతిక ఆధారాలతో సహా గుర్తించిన పోలీసులు నిందితుడు మధుకర్ ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరమంగీకరించడంతో చోరీ సొత్తు బ్యాంకులో పెట్టి రుణం తీసుకున్న వివరాలను సైతం సేకరించి కేసు నమోదు చేశారు. నేరానికి వినియోగించిన ద్విచక్ర వాహనం మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని పూర్తి ఆధారాలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదుతో నమోదైన దోపిడీ కేసులో కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం ఉన్నట్లు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ తిరుమల్ తెలిపారు. ఘటన జరిగిన 24 గంటలు ఆధారాలతో సహా నిందితుని అరెస్టు చేసిన త్రీటౌన్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

నేరాలు-దారుణాలు

విద్యుత్ వైరు చోరీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామంలో హుస్సేన్ మియా వాగు సమీపంలో ఉన్న మంచినీటి బావి వద్ద శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు మోటార్ రూమ్ తాళాలు పగలగొట్టిన , వైరు దొంగతనానికి పాల్పడ్డారు. స్టార్టర్ల నుండి మోటార్ల వరకు కాపర్ వైర్లను దొంగలించారు. శనివారం ఉదయం మోటార్లు వేసేందుకు వచ్చిన పంపు ఆపరేటర్లు తాళాలు పగిలి ఉండడం, గమనించారు. దొంగిలించిన వైర్ల విలువ దాదాపు రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందని ఆపరేటర్లు తెలిపారు. ఘటనపై సర్పంచ్ రేకుల జ్యోతి పోలీసులకు సమాచారం అందించారు గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వరుస చోరీలకు పాల్పడిన నిందితుడు

-అరెస్ట్‌వివరాలు వెల్లడించిన గోదావరిఖని ఏసిపి మడత రమేష్

రామగిరి ప్రభాతవార్త తాళం వేసి ఉన్న ఇళ్లను పగటిపూట రెక్కీ చేసి,



రాత్రివేళ తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని మంథని సీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం, రామగిరి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ మంథని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.జగిత్యాల జిల్లా తారక రామనగర్‌కు చెందిన వనం రాము (36) తాళం వేసిన ఇళ్లను లక్ష్ యంగా చేసుకుని భార్య కవితతో పాటు మరో ముగ్గురితో కలిసి చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పగటిపూట గ్రామాల్లో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రి సమయంలో తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు, నగదు దొంగిలించేవారని పేర్కొన్నారు.ఈ నెల 8న రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తుండగా తాళం వేసిన ఇళ్లను పరిశీలిస్తూ అనుమానాస్పదంగా తిరుగుతున్న రాముని గుర్తించారు. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకుని తనిఖీ చేయడంతో బటన్ కత్తి లభించింది. విచారణలో పలు చోరీలకు పాల్పడినట్లు నిందితుడు అంగీకరించినట్లు ఏసీపీ తెలిపారు.కల్వచర్ల, ఓడేడు, ముత్తారం, దొంగతుర్తి, పత్తిపాక, రత్నాపూర్, జూలపల్లి తదితర ప్రాంతాల్లో గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది జూన్ వరకు పలు చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. కల్వచర్ల, ఓడేడు ప్రాంతాల్లో జరిగిన చోరీల్లో భారీగా బంగారు ఆభరణాలు, నగదు అపహరించినట్లు తెలిపారు.చోరీ చేసిన ఆభరణాల్లో కొన్నింటిని జగిత్యాలలోని ముత్తూట్ పిన్‌కార్ప్‌లో తాకట్టు పెట్టగా, మరికొన్నింటిని నగల దుకాణంలో విక్రయించినట్లు విచారణలో వెల్లడైంది. చోరీ సొమ్ములో కొంత మొత్తాన్ని సహచరులకు ఇచ్చి, మిగిలిన మొత్తాన్ని వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు పోలీసులు తెలిపారు. మరో రూ.2 లక్షలను సెప్టిక్ ట్యాంకర్ కొనుగోలు కోసం చెల్లించినట్లు వెల్లడించారు.నిందితుడి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని, చోరీ సొత్తు రికవరీతో పాటు ఇతర నిందితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన మంథని సీఐ బి.స్వామి, ఎస్సై టి.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ భార్గవ్, కానిస్టేబుళ్లు డి.రమేష్, వి.అభిషేక్, బి.రాజ్‌కుమార్‌లను ఏసీపీ అభినందించారు.

ఆమె కళ్లతో ఇద్దరికీ చూపు

ధర్మపురి, ప్రభాతవార్త. ధర్మపురి మండలం,



మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన ఆవునూరి లావణ్య (21) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేశారు. తిమ్మాపూర్ శివారులోని హనుమాన్‌గండి వద్ద రెండు రోజుల క్రితం జరిగిన ప్రమా దంలో తీవ్రంగా గాయపడిన లావణ్య జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ శనివారం మృతి చెందింది. దీంతో తల్లి గంగ, సోదరులు మహేష్, శ్రీనివాస్, ప్రదీప్‌లు నేత్రదానానికి అంగీకరించారు.లావణ్య కళ్లను ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి అందజేయడంతో మరో ఇద్దరికి చూపు లభించనుంది. యువతి మృతి పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, మరోవైపు మృతురాలి కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని అభినందించారు.

శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త:

శ్రీనివాసులు పేరు కలిగిన వ్యక్తులు ఏ కార్యక్రమం చేసిన ఆ కలియుగ దైవం శ్రీనివాసుని దైవానుగ్రహం ఉంటుందని శనివారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ద్వారా నిరూపితమైందని తెలంగాణ రాష్ట్ర శ్రీనివాసల సేవా సంస్థ అధ్యక్షులు ఊట్కూరు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర శ్రీనివాసల సేవా సంస్థ ఆధ్వర్యంలో తల సేమియా బాధితుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం రాష్ట్ర అధ్యక్షులు ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి కోరుట్ల శ్రీనివాసుల సేవా సంస్థ బాధ్యులు శ్రీరాముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ లు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీనివాసుల పేరు పెట్టుకోవడమే కాదు మేము సేవలో కూడా ముందుంటామని నిరూపించినందుకు శ్రీనివాసులు అందరినీ అభినందించారు. ఈ రక్తదాన శిబిరానికి 25 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, కోరుట్ల ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ సునీత, ప్రొఫెసర్



వైద్యులు ప్రవీణ్, జగిత్యాల బ్లడ్ బ్యాంక్ సిబ్బంది చిలువేరి ఉదయ ప్రసాద్, ఫార్మసీ ఆఫీసర్,ప్రమిత,హెడ్ నర్స్,కృష్ణకుమారి,సానిటేషన్ సూపర్వైజర్ సంతోష్,మల్లికార్జున్,రియాజ్ జగిత్యాల జిల్లా వైద్య సిబ్బంది షరియా, కోరుట్ల శ్రీనివాసుల బాధ్యులు పాల్గొన్నారు.

పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా బోనాలు వేడుకలు







కోరుట్ల టౌన్,ప్రభాతవార్త:

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, కోరుట్ల పబ్లిక్ స్కూల్, నవ జ్యోతి హై స్కూల్ లలో ఆషాడమాసం సందర్భంగా బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేసే ఉద్దేశ్యంతో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ లు మాట్లాడుతూ విద్యార్థులు సంప్రదాయ తెలంగాణ వేషధారణలో పాల్గొని బోనం సమర్పణను ప్రతీకాత్మకంగా ప్రదర్శించారు. పోతరాజు వేషధారణ, జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, భక్తి సంప్రదాయాల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని భావితరాలకు అందించే బాధ్యతను గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల నిర్వహకులు తుమ్మనపల్లి సత్యనారాయణ, గుజ్జేటి వెంకటేష్, సుజాత సుకుమారులతోపాటు పలుపాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన శ్రీ అరుణోదయ ఐగినిట్ 2026

కోరుట్ల, ప్రభాతవార్త :



శ్రీ అరుణోదయడిగ్రీ కళాశాల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు కోరుట్ల పట్టణంలోని పోతని భూమయ్య గార్డెన్స్ లో నిర్వహించిన ఐగినిట్ 26 ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా ట్రస్మా పట్టణ అధ్యక్షులు, కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఎ. బారీ, మాస్ట్రో విద్యాసంస్థల చైర్మన్ ఆకుల రాజేష్ లు మాట్లాడుతూ ఫోన్లకు దూరంగా ఉండి మీ కెరియర్ పై దృష్టి పెట్టాలన్నారు. కోరుట్ల పట్టణంలో 1994వ సంవత్సరంలో స్థాపించబడి ఎంతోమంది గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు గత 32 సంవత్సరాలుగా విద్యానందిస్తున్నటు వంటి అరుణోదయ డిగ్రీకళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. కళాశాల



కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని అందుకే ప్రతి ఒక్క యువకుడు దేశం పట్ల బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్,డైరెక్టర్లు రాజేంద్రప్రసాద్,కొత్తరాజు,లక్ష్మీభవాని పాల్గొన్నారు.

శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే "హంగామా"

కోరుట్ల, ప్రభాతవార్త :





కోరుట్ల పట్టణంలోని జి.ఎస్. గార్డెన్స్ లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నూతనంగా చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగత వేడుకలు నిర్వహించారు. "హంగామా" పేరిట నిర్వహించిన ఈ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, కోలాహలంగా సాగాయి.ఈ సందర్భంగా కరస్పాండెంట్ నలువాల శేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత లు మాట్లాడుతూ విద్యార్థులు లెక్చరర్ల మార్గదర్శకత్వంలో క్రమశిక్షణతో చదివి, కళాశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, డాన్సులు, పాటలు, వినోదాత్మక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విభిన్న పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



మాస్ట్రో జూనియర్ కళాశాలలో గోరింటాకు సంబరాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలో ని మాస్ట్రో జూనియర్ కళాశాలలో గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల మహిళా అధ్యాపకులు, విద్యార్థులు గోరింటాకును స్వయంగా తయారు చేసి అందంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవటం వల్ల మహిళలు, అమ్మాయిలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపన్యాసక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి విద్యామందిర్‌లో ఘనంగా బోనాల వేడుకలు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు అందంగా అలంకరించిన బోనాలతో బోనం తీశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తోగిటి జగదీశ్వర్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి పరంధాం, ఉపాధ్యాయులు దాసరి రేఖ, సుస్మిత, రాజ్యలక్ష్మి, వసంత,సునీత,రాణి, చిలివేరి శంకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ కళాశాలలో అలరించిన బోనాల సంబరాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోలో రామకృష్ణ డిగ్రీ,పీజీ కళాశాలలో ఆషాడ మాసం సందర్భంగా బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో శ్రేష్టమైనవని, ఆషాడ మాస బోనాల పండుగ వేడుకల వెనుక నేపథ్యాన్ని విద్యార్థినిలకు వివరించారు. విద్యార్థినిల్ము అధ్యాపకులు బోనం ఎత్తుకొని త్రిశక్తి మాత ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడి పెళ్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ,ప్రిన్సిపల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నీళ్లలో ఉన్న కుటుంబాలకి ఆపన్నహస్తం... ఆత్మీయ పరామర్శ

ప్రజలపై చెరగని అభిమానానికి జీవన్ రెడ్డియే నిదర్శనం !

బీర్ పూర్ ప్రభాత వార్త





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పలు కుటుంబాల పరామర్శల లో పాల్గొన్నారు.వివిధ కారణాలతో తమ వారిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న పలు కుటుంబాలను స్వయంగా పరామర్శించి ధైర్యం చెప్పారు.మండలంలోని రేకులపల్లి గ్రామానికి చెందిన జాడి ఓదెలు కుమారుడు అకాల మరణం చెందారనే వార్త తెలుసుకున్న జీవన్ రెడ్డి తక్షణమే స్పందించారు. రేకులపల్లిలోని ఓదెలు నివాసానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పుత్రశోకంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఓదార్చి, వారికి ధైర్యాన్ని తెలిపారు. అంతేకాకుండా, ఆ కుటుంబ పరిస్థితిని గమనించి వారికి అండగా నిలుస్తూ తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేద ప్రజల పట్ల ఆయనకు ఉన్న ప్రత్యేక అభిమానాన్ని, ఉదారతను ఈ సందర్భంగా స్థానికులు ప్రశంసించారు.అనంతరం తాళ్ల ధర్మారం గ్రామ పాలకవర్గం సభ్యులు నల్ల సత్తి రెడ్డి గారి మాతృమూర్తి ఇటీవల మరణించగా, వారి నివాసానికి వెళ్లిన జీవన్ రెడ్డి.. సత్తి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి తన సానుభూతిని తెలియజేస్తూ, మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ప్రజా సమస్యల పరిష్కారంలోనే కాకుండా, కష్టాల్లో ఉన్న ప్రజలకు నేనై ఉన్నా అంటూ కొండంత అండగా నిలిచే నిఖార్సయిన ప్రజా నాయకుడు పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ, వారి సుఖదుఃఖాల్లో భాగస్వామి అయ్యే నిజమైన నాయకుడు జీవన్ రెడ్డి అని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీలు మసర్తి రమేష్, గుడిసె జితేందర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు మల్లారెడ్డి, చెరుపూరి సుభాష్ యాదవ్, రీక్కల ప్రభాకర్,మొండయ్య మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సింగరేణికి కొత్త బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు సంస్థ అభివృద్ధికి మైలురాయి

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి శాలువాతో సన్మానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సింగరేణికి కొత్త బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు సంస్థ అభివృద్ధికి మైలురాయి అని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి అన్నారు. శనివారం హైదరాబాద్ లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీ సీఎల్) కు తాడిచర్ల బ్లాక్ 2 మరియు పీకేఓసీ 2 డీప్‌సైడ్ కోల్ బ్లాక్ లను కేటాయిం చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



సింగరేణి సంస్థకు ఈ కొత్త బొగ్గు బ్లాక్‌లను కేటా యించడం వల్ల సంస్థ భవిష్యత్ విస్తరణకు, ఉత్పత్తి సామర్థం పెంపునకు ఎంత గానో ఉపయోగపడుతుం దన్నారు. ఈ నిర్ణయం పెద్దపల్లి ప్రాంత అభివృద్ధికి, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడానికి, ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు. తాడిచర్ల బ్లాక్ 2, పీకేఓసీ 2 డీప్‌సైడ్ కోల్ బ్లాక్‌ల కేటాయింపునకు కృషి చేసిన కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కేటా యింపులు సింగరేణి సంస్థ చరిత్రలో ఒక కీలక ముందడుగుగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని వచ్చిన సమాచారం మేరకు కొత్తపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు నిందితులు మధ్యప్రదేశ్ రాష్ట్రం ధార్ జిల్లా, తాండా తాలూకాకు చెందిన వారుగా గుర్తించారు. పట్టుబడిన వారిలో సర్దు(25), సర్దార్ (29) లు ఉన్నారు. నలుగురు దొంగల ముఠా శుక్రవారం కరీంనగర్ కు చేరుకొని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రేకుర్తి, మల్కాపూర్ ఏరియాలో రెక్కీ నిర్వహించినట్లు విచారణలో గుర్తించారు. వీరు గత సంవత్సరం సంక్రాంతి సమయంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకుంట ఏరియాలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసు విచారణలో తేలింది.నలుగురు సభ్యులు గల ముఠాలో ఇద్దరు పారిపోగా పట్టుబడిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు కొత్తపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్సై సాంబమూర్తి కానిస్టేబుల్ శ్రీనాథ్, వెంకటేష్, మహేష్, ఇతర సిబ్బందినీ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ అభినందించారు.

బ్లూబెల్స్‌లో బోనాల పండుగ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్‌లో శనివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, పోతరాజుల వేషధారణ, శివశక్తుల నృత్యాలు, జానపద పాటలతో అలరించారు. డప్పుచప్పుళ్ల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ జంగా సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బి. సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు సూచనలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు ఉద్యాన పట్టు పరిశ్రమల విస్తరణ అధికారి బోడుకల రాము శనివారం పలు సూచనలు ఇచ్చారు మండలంలోని మిర్జంపేట్ గ్రామానికి చెందిన పుప్పాల విక్రమసింహారావు తోటలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు అనంతరం రైతులతో సమావేశమై తోటల నిర్వహణ, దిగుబడుల పెంపు, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, తెగుళ్ల మరియు పోషకాహార లోపాల నివారణపై సాంకేతిక సూచనలు అందించారుఈ కార్యక్రమంలో సిగ్నెట్ కంపెనీ డిసిఓ మనోహర్,అజయ్, ఆయిల్‌పామ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

గొడ్డలితో కొడుకుపై తండ్రి దాడి

నిద్రిస్తున్న కుమారుడిపై ఒక్కసారిగా దాడి

అపస్మారక స్థితిలో సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలింపు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: కన్నతండ్రే కొడుకుపై గొడ్డలితో దాడి చేసిన ఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ దాడిలో గుడిపేట రాజేందర్ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్కపేటకు చెందిన గుడిపేట రాఘవులు, ఆయన కుమారుడు రాజేందర్ మధ్య గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో రాఘవులు పనులకు వెళ్లి మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. ఇంట్లో నిద్రిస్తున్న కుమారుడు రాజేందర్‌పై ఒక్కసారిగా గొడ్డలితో దాడి చేయగా తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనలో రాజేందర్ గాయపడి రక్తపు మడుగులో పడిపోయి, అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. విషయం గుర్తించిన స్థానికులు వెంటనే రాజేందర్‌ను చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య కుటుంబ కలహాలా, మరే ఇతర కారణామా అనేది తేలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

కేంబ్రిడ్జ్ స్కూల్లో బోనాల వేడుకలు



మానకొండూర్, ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి సంప్రదాయంగా ఆషాడ మాసం సందర్భంగా శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్లో బోనాల పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు అత్యంత భక్తి శ్రద్ధలతో బోనం చేపట్టి, పోతరాజుల నృత్యాలతో, పోచమ్మ ఎల్లమ్మ, మైసమ్మ పోలేరమ్మ అమ్మవారి వేషధారణతో డబ్బు చప్పుల మధ్య అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. బోనాల పండుగ వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు నృత్యాలు చేపడుతూ ఈ ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కేంబ్రిడ్జ్ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ దుంపటి అంజలి, శ్రీనివాస్ మాట్లాడుతూ బోనాల పండగ హైదరాబాదును కలరా, మచూసి నుండి కాపాడడానికి అమ్మవారికి నైవేద్యం సమర్పించడం ద్వారా అమ్మవారి కరుణించి రోగాల వారి నుండి హైదరాబాదును రక్షి ంచిందని, అదే సంస్కృతి, సంప్రదాయాన్ని రాష్ట్రం నలుమూలల విస్తరించిందన్నారు. ఆషాడ మాసంలో వచ్చే రోగాలు, అంటువ్యాధుల నుండి ప్రజల్ని కాపాడి, రాష్ట్రాన్ని ప్రజలను సుభిక్షంగా ఉంచాలని తెలంగాణ లో బోనాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత,సువర్ణ,చందన, మంజుల, మోనిక,నర్మదా, శ్రీ మహి, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట, పొట్లపల్లి రోడ్డుకు నిధులు మంజూరు

చిగురుమామిడి, ప్రభాత వార్త :చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామం నుండి పొట్లపల్లి రహదారి నిర్మాణంతో బాటు బ్రిడ్జీ ల నిర్మాణం కొరకు రెండు కోట్ల 30 లక్షలు నిధుల మంజూరిపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సర్పంచ్ గూళ్ల రజిత రాజు, ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రోడ్డు నిర్మాణం ఈ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల అని, నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా కల నెరవేరిందని నవాబుపేట గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అదనపు కట్నపు కోసం అల్లుని వేధింపులు..

మామ ఆత్మహత్య.....ముగ్గురిపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త: కూతురును అదనపూ కట్నం తేవాలని అల్లుని వేదింపులు భరించలేక మామ పురుగుల మందు త్రాగి చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధ రాత్రి కరీంనగర్ ఆస్పత్రిలో మృతి చెందాడని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి శనివారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.వీణవంక మండలము చల్లూరు గ్రామానికి చెందిన రామిడి సంజీవరెడ్డి తన కూతురు రజితను అదే గ్రామానికి చెందిన లంబుమల్లారెడ్డి కుమారుడు శ్రావణకుమార్ కు 2012లో వరకట్నముతో లాంఛనాలతో ఘనంగా వివాహం జరిపించాడు. అన్యోన్యంగా జరిగిన వీరి కాపురంలో ఒక కూతురు,కుమారుడు సంతానం కలరు.గత 4 నాలుగు సంవత్సరాలుగా అదనపు కట్నం తేవాలని కూతురు రజితను భర్త శ్రావణ్ కుమార్, తల్లితండ్రులు మానసికంగా,శారీరకంగా వేధించడంతో పాటు ఇబ్బందులకు గురి చేసి,మెట్టింటికి పంపించి , కాపురానికి తీసుకెళ్ల క పోవడంతో అనేక సార్లు పంచాయితీలు నిర్వహించిన అల్లుడైన శ్రావణ కుమార్ లో మార్పు రాకపోవడంతో మనో వేదనకు గురై సంజీవ రెడ్డి (50) ఈ నెల 3న పురుగుల మందు త్రాగగ గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెం దాడు.మృతునికి కుమారుడు ,భార్యకలదు. భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు పై ముగ్గురిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణ శివారులోని ముక్కాస్ ఫంక్షన్ హాల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారంవిలాసాగర్ గ్రామానికి చెందిన దులపల్లి శంకర్ తన టాటా ఏస్ వాహనం టీఎస్ 23 టి 7680ను మెట్‌పల్లి వైపు నుండి కోరుట్ల వైపుకు అతి వేగంగా, నిరక్ష ్యంగా నడుపుతూ, ఎదురుగా తన ఎలక్ట్రిక్ స్కూటర్‌పై వస్తున్న కోరుటకు చెందిన మొహమ్మద్ కాసీం (37) ను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో మొహమ్మద్ కాసీంకు ముఖంతో పాటు శరీరంలోని ఇతర భాగాల్లో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అంబులెన్స్ ద్వారా కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య అనీఫా బేగం ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

జనసేన ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన జనసైనికులు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

నిజామాబాద్‌లోని సుగుణ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించనున్న జనసేన ఆత్మీయ సమ్మేళనానికి జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు, జనసైనికులు తరలివెళ్లారు.మెట్‌పల్లి నుంచి యూసుఫ్‌నగర్ ఉప సర్పంచ్ రమేష్, ఏనుగుందుల అజయ్, అబ్బూరి ఆనంద్, మ్యాదారపు మారుతి, జైపాల్ తదితరులు సమ్మేళనానికి బయలుదేరారు. జనసేన పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై



సమ్మేళనంలో చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనసైనికులు తరలివెళ్లారు.

పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

- వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. శనివారం మెట్‌పల్లిలోని జువ్వాడి భవన్‌లో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 52 మంది లబ్ధిదారులకు రూ. 25,08,800 విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్



మైలారపు లింబాద్రి,వైస్ ఛైర్మన్ నవీన్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు బత్తుల నరేష్,అజయ్ గుడికందుల, పందిరి రమేష్, నునుగొండ నరేష్,ముకీమ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైస్,షేక్ మహమ్మద్, జెట్టి లక్ష్మణ్,పిప్పెర రాజేష్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ (నాపా), మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు మాజీ సాంబార్ ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం మెట్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ అన్నారపు నితిన్ పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దాదాపు వెయ్యి మంది ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాంబార్ ప్రభాకర్, గుంటుక విష్ణు, భీమనాథ్ సత్యనారాయణ, జోగ జగదీశ్వర్, గజం రవి, జోగా రాజా



గంగారాం, మల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రుద్ర ప్రసాద్, గాజంగి సుదర్శన్, పోతు సత్యనారాయణ, జిల్లా వెంకటేశ్వర్లు, గుంటుక సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువు గండి పనులను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని పెద్ద చెరువుకు ఇటీవల పడిన గండిని పూడ్చే పనుల పురోగతిని బీఆర్ఎస్ నాయకులు శనివారం పరిశీలించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు చెరువును సందర్శించిన నాయకులు పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇటీవల పెద్ద చెరువుకు గండి పడటంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ఎమ్మెల్యే సంజయ్ చెరువును పరిశీలించి, గండిని తక్షణమే పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.సోమవారం నాటికి గండి పూడ్చే పనులు పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించగా, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బంగారు కాళ్ళ కిషోర్, ఆకుల ప్రవీణ్, భీమనాతిని సత్యం, మొరపు తేజ, ద్యావనపెల్లి ప్రసాద్, జోగ జగదీశ్వర్, పూదారి సుధాకర్ గౌడ్, బర్ల అర్జున్, ఎండి జావిద్, ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, జక్కని బాబు, ఓజ్జల శ్రీనివాస్, సోమిడి రఘు తదితరులు పాల్గొన్నారు

మల్లాపూర్‌లో ఘనంగా బోనాల జాతర

మల్లాపూర్ ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలోని వికాస్ మోడల్ స్కూల్ లో శనివారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల వేషధారణ తొ అలరించి ఎంతో ఉత్సాహంగా విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠశాల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల కరస్పాండెంటు సింగారపు అశోక్, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నన్నపునేని

దుగ్గొండి, ఆగస్టు 8, ప్రభాతవార్త: సీనియర్ నాయకులు నల్లగొండ రమేష్, నల్లగొండ కోటిల తండ్రి నల్లగొండ నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందారు. అట్టి విషయాన్ని తెలుసుకొని తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి, ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ నాయకులు రాజుకిశోర్, తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, ధోనపాటి జెనార్దన్ రెడ్డి పాలుగోన్నారు.



మెట్‌పల్లి వార్త

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ

మెట్‌పల్లి రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మనగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన జరుపుల రాయల్ నాయక్ తనయుడు జరుపుల మహేష్ నాయక్, తన కంపెనీ సహకారంతో శనివారం స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, కంపాస్ బాక్సులను పంపిణీ చేశారు.సొంత గ్రామానికి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో మహేష్ నాయక్ గతంలో సుమారు రూ. 2 లక్షల విలువైన కంప్యూటర్ సిస్టమ్‌ను పాఠశాలకు అందించడంతో పాటు విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. తాజాగా మరోసారి విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం పట్ల గ్రామ సర్పంచ్ చిలేవేరి విజయ విజయ్ గౌడ్ అలాగే గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహేష్ నాయక్, ఆయన తల్లిదండ్రులకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్ నియామకం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి, వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీలో నూతన నియామకాలు శనివారం చేపట్టినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్ తెలిపారు. ప్రధాన కార్యదర్శులుగా జెట్టి లక్ష్మణ్, మార్గం కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా నేమూరి లక్ష్మణ్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.త్వరలోనే పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని రైసుద్దీన్ తెలిపారు.కాగా నూతనంగా నియమితులైన ప్రధాన కార్యదర్శి జెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ పట్టణంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు రాబోయే ఎన్నికల్లో జువ్వాడి నర్సింగ్ రావు విజయానికి సమష్టిగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

బస్సు సౌకర్యం, రహదారి అభివృద్ధికి వినతి

మల్లాపూర్ ప్రభాతవార్త : ఈరోజు వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ జువ్వాడి నర్సింగరావు కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.కోరుట్ల నుండి వయా గుండంపల్లి, మల్లాపూర్ మీదుగా ఖానాపూర్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. గుండంపల్లి-సాతారం నుండి మల్లాపూర్ వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్డును 11 తీ రోడ్డుగా మార్చి, రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగింది.ఈ రెండు సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య, చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సు య్య, జిల్లా కిషన్ సేల్ అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, బాపురెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ,కాంగ్రెస్ పార్టీల మధ్య విమర్శల పోటేనా?.అభివృద్ధిపై దృష్టి ఏది?

– నిరసన వ్యక్తం చేస్తున్నా దళిత నాయకులు

ముస్తాబాద్ ప్రభాతవార్త:

గుంతల మయంగా ఉన్న ముస్తాబాద్ నుండి దుబ్బాకకు వెళ్లే ప్రధాన రహదారి పై మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మెట రాజు అధ్వర్యము లో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొమ్మెట రాజు మాట్లాడుతూబీజేపీ,కాంగ్రెస్ పార్టీల మధ్య అభివృద్ధి కంటే రాజకీయ రగడ ప్రధానంగా మారుతుందని తెలిపారు.గుంతల మయంగా మారిన రోడ్డును కాంగ్రెస్ నాయకులు వీడియోలు తీసి గ్రూప్ లలో పెడుతున్నారు. బీజేపీ నాయకులు అదే రోడ్డులో వరినాట్లు వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వుంది.బీజేపీ కేంద్రములో అధికారంలో వుంది.ఇరు పార్టీల మధ్య వాగ్వాదం వలన మండల ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఇరు పార్టీల నాయకులు ఈ రోడ్డులో తట్టెడు మన్ను పోయలేదని,మండల రోడ్ల అభివృద్ధి అంటే ఇరు పార్టీల విమర్శలేనా అని అన్నారు.వెంటనే



రాష్ట్రములో అధికారంలో వున్న పార్టీ సంబంధింత శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి గుంతలుగా వున్న రోడ్డుకు నిధులు మంజూరు చేసి డబుల్ రోడ్డును వేయించాలని కోరారు.లేని యెడల మండల దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యములో ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో సుంచూ మల్లేష్, నాగరాజు, రమేష్, సంతోష్, కార్తీక్, పర్షరాములు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లితండ్రులపైన కఠినచర్యలు

ముస్తాబాద్,ప్రభాతవార్త:



మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లితండ్రులపైన కఠిన చర్యలు తీసుకుంటామని ముస్తాబాద్ ఎస్సై జ్యోతి తెలిపారు. శనివారం రామలక్ష్మణ పల్లె గ్రామ శివారులో వెళ్తున్న మైనర్ బాలుడికి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై జ్యోతి మాట్లాడుతూ తల్లి తండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపైన కఠిన చర్యలు తీసుకుంటామని,రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించి, ప్రమాదాలు జరగకుండా సహకరించాలని తెలిపారు.

ఘనంగా బోనాల వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా



పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా , బోనాలతో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ బోనాలు కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజల భక్తి, సంప్రదాయం, ఐక్యత, కృతజ్ఞతలకు ప్రతీక అని అన్నారు. ఆధునిక విద్యతో పాటు విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.

బీడీ కార్మికుల,వృద్ధుల పెన్షన్లపై కాంగ్రెస్ నిరక్ష్యం వహించద్దు

బీజేపీ నాయకులు కస్తూరి కార్తీక్ రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త:



బీడీ కార్మికుల,వృద్ధుల, పెన్షన్ల విషయములో ప్రభుత్వం నిరక్ష్య వైఖరి అవలంభిస్తోందని బీజేపీ నాయకులు కస్తూరి కార్తీక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయములో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే బీడీ కార్మికులు,వృద్దులు,తమ సమస్యలను ప్రభుత్వానికి విన్న వించుకుంటున్న స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కష్టపడి కుటుంబాలను పోషిస్తున్న బీడీ కార్మికులకు వయస్సు పైబడి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నా వృద్దులకు పెన్షన్లు సకాలములో అందించకపోవడం ప్రభుత్వ బాధ్యతరాహిత్యానికి నిదర్శనమని తెలిపారు. పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి పేదల సమస్యలను పట్టించుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరికాదని హెచ్చరించారు. బీడీ కార్మికులు,వృద్ధులు పెన్షన్ ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చేసి ఆర్వులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ లను సకాలములో అందించాలని కోరారు. వెంటనే పెన్షన్ ల సమస్యల్ని పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యములో ప్రజలపక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని డిమాండ్ చేశారు.

విప్లవ వీరుడు సాయన్న జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షులు కీర్తి మల్లయ్య ఆధ్వర్యంలో సామాజిక విప్లవ వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య పండుగ సాయన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను బానిసత్వం, వెట్టి చాకిరి వ్యవస్థల నుండి విముక్తి చేయడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు.ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం మహిళా సాధికారత,రైతు సంక్షేమం, కులాల మధ్య ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు అని కొనియాడారు.తెలంగాణ బందుక్ గా ప్రజా వీరుడు పండుగ సాయన్న అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, వార్డు సభ్యులు లింగంపల్లి అనిల్ నాయకులు కుమార్,వసుల బాలరాజు, కీర్తి రవి, కొమ్ముల పరశురాములు, ఎలవేణి మల్లయ్య పాల్గొన్నారు.

ఎస్సీసెల్ మండల అధ్యక్షులుగా కాంపల్లి శ్రీనివాస్



ముస్తాబాద్ ప్రభాతవార్త:

ముస్తాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గా కాంపెల్లి శ్రీనివాస్ ను శనివారం నియమించారు.ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా నియమితులైన కంపెల్లి శ్రీనివాస్ కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సిరిసిల్ల వార్త



17 వ పోలీస్ బెటాలియన్‌లో ప్రతి శనివారం 10కే రన్

17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఛటర్జీ

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



సిబ్బందిలో శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, మానసిక ఉత్సాహాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో 17వ బెటాలియన్‌లో శనివారం 10 కిలోమీటర్ల రన్నింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ మాట్లాడుతూ పోలీసు శాఖలో విధులు నిర్వహించే సిబ్బందికి శారీరక దృఢత్వం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా స్పందించేందుకు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు.ప్రతిరోజూ వ్యాయామం, రన్నింగ్ వంటి శారీరక కార్యకలాపాలను జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు విధి నిర్వహణలో, చురుకుదనంతో పనిచేయవచ్చని తెలిపారు. సిబ్బంది ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్‌పై బెటాలియన్‌లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :



మండలంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు అనిల్ పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రం లో కార్యక్రమ నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలన్నారు.కార్యక్రమంలో ప్రజలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జాతీయ జెండా ప్రాధాన్యతను ప్రజలకు వివరించి కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమన్వయంతో నిర్వహించేందుకు నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు బత్తిని సాయగౌడ్, అనిల్,చంద్రం,లక్ష్మారెడ్డి,హరీష్ పాల్గొన్నారు.

పబ్లిక్ సర్వీస్ విభాగంలో శ్రీధర్ రెడ్డి కి డాక్టరేట్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

పబ్లిక్ సర్వీస్ రంగంలో విశిష్ట సేవలు, వృత్తిపరమైన ప్రతిభ, సమాజానికి చేసిన సేవలను గుర్తిస్తూ ఎడమల శ్రీధర్ రెడ్డికి యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ లీడర్‌షిప్ ఎక్సలెన్స్ సంస్థ అందిస్తున్నట్లు యూనివర్సిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 29 న పుదిచ్చేరిలో నిర్వహించే యూనివర్సిటీ కాన్వకేషన్ కార్యక్రమంలో డాక్టరేట్ ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ సెలక్షన్ కౌన్సిల్ ఆమోదంతో డాక్టర్ శ్రీకాంత్ తోడేటి నామినేషన్ మేరకు డాక్టరేట్ ప్రధానం చేస్తున్నారు.



అట్టహాసంగా అలరించిన అల్ఫోర్స్ జూనియర్ కళాశాల జాయిజ్ ఫ్రెషర్స్ డే వేడుకలు

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త:



స్థానిక అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో జాయిజ్ పేరుతో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు అత్యంత ఉత్సాహ భరిత వాతావరణం లో అట్టహాసంగా జరిగాయి. విద్యార్థుల ఆటపాటలు,నృత్యాలు,సాంస్కృతిక ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణం రోజంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, శ్రీ సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి





ప్రజ్వలనతో వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలే ధ్యేయంగా ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అద్భుతమైన ప్రదర్శనలు కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేకంగా అభినందిస్తూ బహుమతులు అందజేశారు. కొత్తగా చేరిన సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని, ఆత్మీయతను పెంపొందించే వేదికగా ఈ ఫ్రెషర్స్ డే నిలిచింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థుల పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎలినినో ప్రభావంతో నీటి సంక్షోభం తీవ్రం కానుంది

-వరి సాగు మానుకొని ప్రత్యామ్నాయ పంటలను పండించుకోవాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎలినినో ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, ఈ పరిస్థితుల్లో రైతులు వరి సాగును విస్తరించకుండా తక్కువ నీటి అవసరం కలిగిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ అంచనాల ప్రకారం రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గడంతో పాటు వర్షాల మధ్య సుదీర్ఘ విరామాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. దీనివల్ల చెరువుల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల మట్టాలు గణనీయంగా తగ్గిపోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,010 చెరువులు ఉండగా ప్రస్తుతం కేవలం 268 చెరువులు మాత్రమే నిండి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు మొత్తం సాగు అవసరాలను తీర్చేందుకు సరిపోవని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలాల మట్టం ఇప్పటికే సగటున 1.12 మీటర్లు తగ్గిందని, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షపాతం మరింత తగ్గితే భూగర్భ జలాలు ఇంకా దిగజారే అవకాశం ఉందన్నారు.

తాగునీటికే ప్రాధాన్యత... వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలి

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యంగా వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున వరి సాగుకు పూర్తిస్థాయిలో నీటి సరఫరాపై ఆధారపడలేమని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు ప్రస్తుతం లేదా ఇకపై కొత్తగా వరినాట్లు వేయడం, వరి సాగు విస్తీర్ణాన్ని పెంచడం పూర్తిగా నివారించాలని సూచించారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో నీటి వినియోగాన్నితగ్గించండి

వ్యవసాయశాఖ సూచించిన కందులు, పెసర, మినుము లు, ఆముదం, జొన్న, సజ్జలు, తగిన తేమ ఉన్న ప్రాంతాల్లో మాత్రమే మొక్కజొన్న వంటి తక్కువ నీటి అవసరం కలిగిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ కోరారు. ప్రత్యామ్నా య పంటల ఎంపిక, విత్తనాల లభ్యత, సాంకేతిక సూచనల కోసం రైతులు తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

కోల్వాయి అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

- సంస్కృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత

- పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి

బీర్‌పూర్. ప్రభాతవార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బోనాల వేడుకలను అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా శోభాయమానంగా మారింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సాంప్రదాయ వస్త్రధారణతో ముస్తాబై వేడుకల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో బోనాలను పసుపు, కుంకుమలు, పూలు, వేప కొమ్మలతో సుందరంగా అలంకరించారు. డప్పు చప్పుళ్లు, డీజే శబ్దాలు, శివసత్తుల సిగాలు, విద్యార్థుల కోలాటాల నడుమ "అమ్మ తల్లి చల్లగా చూడాలమ్మ.. బోనాలమ్మ దుర్గమ్మ తల్లి" అంటూ చేసిన మైక్ ఘోషతో పాఠశాల ప్రాంగణం మారుమోగింది. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, విశిష్టత మరియు సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందనీ మన పూర్వీకులు, పెద్దలు మనకు అందించిన ఈ గొప్ప సంస్కృతీ సంప్రదాయాలు ప్రతి ఇంటి జీవన విధానంలో భాగమయ్యాయి. ప్రకృతిని, అమ్మవారిని పూజించే ఈ పండుగ విశిష్టతను నేటి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పండుగలను, సంస్కృతిని కాపాడుకుంటూ ముందుకు సాగాలి. అన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన తెలంగాణ జానపద నృత్యాలు, బోనాల పాటల అభినయాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా రూపుదిద్దిన ఈ వేడుకల్లో అక్షర పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగ పోటీలలో దేవుని తండా విద్యార్థిని ప్రతిభ

చందుర్తి, ప్రభాతవార్త:

చందుర్తి మండలంలోని దేవుని తాండాకు చెందిన భూక్య చైత్రహాసిని జాతీయ స్థాయియోగా పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో నిలిచింది. దేవుని తాండాకు చెందిన భూక్య అగన్ లాల్ కుమార్తె అయిన చైత్రహాసిని, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదువుతుంది. ఇటీవల జరిగిన సీఐ ఎస్సీ ఈ జోనల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స యోగా పోటీల్లో 2 స్వర్ణ పతకాలు, 1 కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ ఎమరాల్డ్ హైట్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన సిఐఎస్సి ఈ నేషనల్ లెవెల్ యోగా ఛాంపియన్ షిప్లో తెలంగాణ యోగా జట్టుకు చైత్రహాసిని కెప్టెన్గా ప్రాతినిధ్యం వహించింది. భవిష్యత్తులో యోగా విభాగంలో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తెస్తానని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. చైత్రహాసిని సాధించిన ఈ గొప్ప విజయం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఆషాఢమాస బోనాల సందడి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్యటెక్నో స్కూల్ లో ఆషాఢ మాస బోనాల పండుగ ,మెహందీ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు.విద్యార్థుల్లో సాంస్కృతిక విలువల ను పెంపొందించడం, తెలంగాణ సాంప్రదాయాలను కాపాడటమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల ప్రమిదలతో బోనాలను అలంకరించి అమ్మవారికి నివేదించారు. బోనాల ఊరేగింపు మరియు పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు వేడుకల్లో కోలాహలాన్ని నింపాయి.దీంతో పాటుగా నిర్వహ్నించిన మెహందీ ఫెస్ట్ లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల మెహందీ డిజైన్లతో తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం/ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో కేవలం చదువు మాత్రమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియ జేయాలనే ఉద్దేశంతోనే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. బోనాలు మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, డీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

భీమన్నను దర్శించుకున్న సినీ హిరో అఖిల్ రాజ్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని రాజు వెడ్స్ రాంబాయి సినిమా హిరో అఖిల్ రాజ్ శుక్రవారం దర్శించుకున్నారు. శ్రీ భీమేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ బద్ధి పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. తదనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు అఖిల్ రాజ్‌కు స్వామివారి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పుట్టిన ప్రతి ఒక్కరికీ వేములవాడ రాజన్న అంటే తెలియని వారు ఎవరూ ఉండరని, తనకు చిన్నతనం నుంచే వేములవాడ రాజన్నపై భక్తి ఉందని, చిన్నప్పటి నుంచి వేములవాడకు వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నానని, ఈ సారి కూడా దర్శించుకొని స్వామివారికి అభిషేకం నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నానని తెలిపారు. తనకు చక్కటి అతిథ్యం, దర్శన ఏర్పాట్లను కల్పించిన ఆలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ రాజన్న స్వామివారి ఆశీస్సులతో తనకు, తన సినిమాలకు మంచి విజయం లభించాలని కోరుకున్నట్లు తెలిపారు.

బహిరంగ చర్చకు సిద్ధమా బండి...?

డబ్బులు రాష్ట్రానివి.. డబ్బా బీజేపీది...
అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
బండిని సవాల్ చేసిన కోమటిరెడ్డి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక సుడా మాజీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కరీంనగర్ 3లో జరుగుతున్న అభివృద్ధి పనులలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ 50 కోట్లలో మొత్తం నేషనల్ హౌసింగ్ బ్యాంక్ కు రుణం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని అందులో కేంద్రంది ఒక్క రూపాయి కూడా వాటా లేదని వెల్లడించారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ 840 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వం 210 కోట్లు ఇవ్వగా, హడ్కో రుణం 420 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని, కేవలం 25 శాతం వాటా 210 కోట్లు మాత్రమే కేంద్రం ఇస్తుందని అన్నారు. మొత్తం 840 కోట్లు కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నట్టు బండి సంజయ్ పదే పదే ప్రచారం చేసుకుంటున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. స్మార్ట్ సిటీ బ్యాలన్స్ 140 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వ వాటా 70 కోట్లు జమ చేసిందని కేంద్ర ప్రభుత్వ వాటా 70 కోట్లు ఇవ్వకుండా మొండి చేయి చూపిందని విమర్శించారు.

చర్చకు సిద్ధమా సంజయ్...?

నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిధుల విషయంపై బండి సంజయ్ కుమార్ చర్చకు సిద్ధమా అని నరేందర్ రెడ్డి సవాల్ విసిరారు. యుఐడిఎఫ్ మార్గదర్శకాల కాపీని బండి సంజయ్ కి ఇస్తానని, తను కార్యాలయానికి వస్తే కేంద్ర బలగాలతో అడ్డుకునే ప్రయత్నం చేస్తారేమోనని, అందుకే వాటిని పోస్టులో పంపిస్తానని తెలిపారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే మొత్తం తామే అభివృద్ధి చేసుకుంటున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు.యుసిఎఫ్ కింద మొదటి విడత ఎంపికలో కరీంనగర్ ఉండేట్టు కృషి చేయడాన్ని తాము అభినందిస్తున్నామని కానీ మొత్తం నిధులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది అని చెప్పటాన్ని ఖండిస్తున్నామని అన్నారు.

ముందు హామీలు నెరవేర్చండి

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల మేరకు కేంద్ర ప్రభుత్వం నుండి కరీంనగర్ అభివృద్ధికి నిధులు తీసుకురావాలని ఆయన సూచించారు. యువతకు నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా ఏదైనా ప్రాజెక్ట్ తీసుకరావాలని, లేకపోతే కరీంనగర్ ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నట్లుగా భావించవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్,కార్పొరేటర్లు వరాల నర్సింగం,పర్వతం మల్లేశం,జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లుల చెల్లింపులో జిల్లా ఆదర్శం

బకాయిల్లో రూ.5.71 కోట్లు చెల్లింపు
50 శాతం క్లియర్ చేసిన పంచాయతీలు :కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లుల చెల్లింపులో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని కలెక్టర్ చిత్రా మిశ్రా ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. గ్రామపంచాయతీల సొంత నిధుల నుంచి విద్యుత్ వినియోగ బిల్లుల చెల్లింపునకు ప్రాధాన్యత ఇవ్వడంతో ఇప్పటివరకు సుమారు 50 శాతం బకాయిలను చెల్లించినట్లు వెల్లడించారు.జనవరి 2026 నుంచి జూలై 2026 వరకు కరీంనగర్ జిల్లాలోని గ్రామపంచాయతీలకు సంబంధించిన విద్యుత్ బకాయిలు రూ.11.26 కోట్లు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీలు తమ సొంత నిధుల నుంచి రూ.5.71 కోట్లు విద్యుత్ బిల్లులుగా చెల్లించాయని పేర్కొన్నారు.గ్రామపంచాయతీల సొంత నిధుల నుంచి ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్ బిల్లులు చెల్లించిన జిల్లాల్లో కరీంనగర్ రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు.గ్రామపంచాయతీల విద్యుత్ బకాయిలను వాస్తవంగా నిర్ధారించేందుకు టీజీఎన్పీడీసీఎల్, జిల్లా పంచాయతీ అధికారి సమన్వయంతో గ్రామపంచాయతీల వారీగా ప్రత్యేక రీకన్సిలియేషన్ ప్రక్రియ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.మండల పంచాయతీ అధికారులు, సంబంధిత విద్యుత్ శాఖ అసిస్టెంట్ అకౌంట్స్ అధికారులతో కలిసి ప్రతి గ్రామపంచాయతీకి సంబంధించిన పెండింగ్ బిల్లులను సమగ్రంగా పరిశీలించారు. ఈ ప్రక్రియ అనంతరం రూ.2.14 కోట్ల మేర బిల్లుల భారం పంచాయతీలపై తగ్గినట్లు తెలిపారు.వాస్తవ విద్యుత్ బకాయిలను ఖచ్చితంగా నిర్ధారించి, వాటి క్లియరెన్స్ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.గ్రామపంచాయతీల విద్యుత్ బకాయిలను పూర్తిస్థాయిలో క్లియర్ చేయడంతో పాటు, భవిష్యత్తులో ప్రతి నెల విద్యుత్ వినియోగ ఛార్జీలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.సర్పంచుల సహకారంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అన్ని రకాల పన్నుల బకాయిలను వసూలు చేయాలని సూచించారు. పన్నుల వసూళ్లతో పాటు గ్రామపంచాయతీలకు వచ్చే అద్దెలు, వేలం తదితర ఇతర ఆదాయ మార్గాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

బోనమెత్తిన విద్యార్థులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఆషాఢ మాసం బోనాల పండుగ. ఆషాడ మాసం చివరి శనివారం సందర్భంగా మన్నెంపల్లి ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు, స్థానిక సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ హాజరయ్యారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి మట్టి కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో సుందరంగా అలంకరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో కోలాహలంగా ఊరేగింపు తీశారు. సంప్రదాయ వేషధారణతో పిల్లలు దుస్తులు ధరించి, అమ్మవారి పాటలకు నృత్యం చేస్తూ ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసేందుకు పాఠశాలలో బోనాల వేడుక నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామమోహన్, ఉపసర్పంచ్ బూడిద కిషోర్, ఉపాధ్యాయులు తిరుపతి, రాజయ్య, శివ, సత్యనారాయణ, సుజాత, నరసింహస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గంగిపల్లి ఎస్ఎస్‌వీలో బోనాల వేడుకలు



మానకొండూర్,ప్రభాతవార్త:తెలంగాణ సంస్కృతిని చాటేలా మానకొండూరు మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యాలయం (ఎస్ఎస్‌వి)లో బోనాల వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించిన్నారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలు ఎత్తుకుని, డప్పు చప్పుళ్లు, పోతరాజుల నృత్యాల మధ్య ఊరేగింపుగా స్థానిక దేవాలయాలకు వెళ్లి అమ్మవారికి బోనం సమర్పించారు.వేడుకల సందర్భంగా విద్యార్థినిలు వీరలు, లంగా వోణీలు ధరించి అలంకరించిన బోనాలతో ర్యాలీగా బయలు దేరి, బాలురు పోతరాజుల వేషధారణలో శివసత్తుల పూనకాలు డప్పు వాయిద్యాలతో పాఠశాల ప్రాంగణమంతా ఓరెత్తింది. విద్యార్థులు జానపద పాటలకు డీజే చప్పులకు నృత్యాలు చేపట్టారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త



భగవతి స్కూల్‌లో బోనాల పండుగ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ భగవతి హై స్కూల్‌లో బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా, అత్యంత వైభవంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందమైన సంప్రదాయ దుస్తులు ధరించి, తలపై బోనాలను మోసుకుంటూ, పోతురాజుల నృత్యాల నడుమ ఊరేగింపుగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు బోనాల పండుగ విశిష్టతను,సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చారిత్రక నేపథ్యాన్ని చక్కగా వివరించారు. అలాగే వాతావరణ మార్పుల వల్ల సంభవించే వ్యాధుల నుండి ప్రజలను రక్షించడంలో సంప్రదాయ ఆచారాలకు, వైద్య శాస్త్రానికి ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. మట్టి కుండ, పసుపు, వేపాకు వంటి సహజ పదార్థాలు ఔషధ గుణాలు కలిగి ఉండి ఆరోగ్య పరిరక్షణలో ఎలా ఉపయోగపడతాయో విద్యార్థులు ఆకర్షణీయంగా వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, జానపద కళారూపాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బి. రమణారావు, డైరెక్టర్ బి. విజయలక్ష్మి, అకాడమిక్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారావు మాట్లాడుతూ, “బోనాలు కేవలం ఒక పండుగ మాత్రమే కాదు; అది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, సామాజిక ఐక్యతకు ప్రతీక అన్నారు. విద్యార్థులు తమ సంస్కృతిని తెలుసుకొని, ఆచార సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాలి తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, భారతీయ విలువల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పి. రామ్ మోహన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పారమితలో విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ సీబీఎస్ఈ పాఠశాలలో విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలను శనివారం ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఓటు హక్కు ప్రాధాన్యతను పెంపొందించేందుకు ఇబ్యాలెట్ విధానంలో ఈ ఎన్నికలు జరిగాయి. విద్యార్థులే బూత్, ప్రిసైడింగ్ అధికారులుగా వ్యవహరించి తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ తంగేళ్ల ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సుగాటి కోటేశ్వర్ రావు, విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు హాజరయ్యారు. అభ్యర్థులతో మాట్లాడి వారికి నాయకత్వ లక్షణాలు, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులని, చిన్న వయసులోనే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించడం అభినందనీయమని అతిథులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత సంఘాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి

కమలాపూర్‌లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

సీనియర్ చేనేత కార్మికులకు ఘన సన్మానం

కమలాపూర్: ప్రభాతవార్త:



చేనేత వృత్తిని బతికించాలంటే చేనేత సంఘాలను బలోపేతం చేయాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేయాలని కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివశంకర్ అన్నారు. సంఘాలు బలపడితేనే చేనేత కార్మిక కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్, మర్రిపెల్లిగూడెం, గోపాల్‌పూర్ గ్రామాల్లోని చేనేత సహకార సంఘాల్లో దశాబ్దాలుగా పనిచేస్తున్న సీనియర్ చేనేత కార్మికులను చేనేత కండువాతో సత్కరించి, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ, మన చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, వాటి ప్రత్యేకత, నాణ్యతకు ఎంతోమంది అభిమానులు ఉన్నారని తెలిపారు. అయితే నేటి తరం చేనేతను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, ముడి సరుకు ధరలను నియంత్రించడం, కార్మికులకు ఆర్థిక చేయూత అందించడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు.ఈ వేడుకలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పులికంటి రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ చేనేత వృత్తి కేవలం జీవనాధారం మాత్రమే కాదు, మన సంస్కృతికి, సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చేనేత వస్త్రమైనా కొనుగోలు చేసి కార్మికులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సంఘం ప్రధాన కార్యదర్శి పోరండ్ల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ శోభన్ బాబు, ఉపాధ్యక్షులు ..దాసి శంకరయ్య, చేరాల సారంగం, కమలాపూర్ చేనేత సంఘ అధ్యక్షులు బైరి జనార్ధన్, మర్రిపెల్లిగూడెం సంఘ అధ్యక్షులు మామిడాల రమేష్ తో పాటు పలువురు చేనేత కార్మికులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండాల్ రెడ్డి



సైదాపూర్,ప్రభాతవార్త:కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దొంత సుధాకర్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... సోమారం క్రాస్ రోడ్ నుండి సైదాపూర్ మీదుగా రాయికల్ గ్రామం వరకు కోటి 25 లక్షలు, దుద్దనపల్లి నుండి మొగిలిపాలెం వరకు బ్రిడ్జి, రోడ్డు నిర్మాణం కోసం మూడు కోట్ల యాభై లక్షలు, గొడిశాల నుండి నల్లరామయ్యపల్లి వరకు కోటి 25 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాడ కొండాల్ రెడ్డి తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దొంత సుధాకర్, వైస్ చైర్మన్ న్యాదండ్ల రాజ్ కుమార్, సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, మండల కొమురయ్య, సారబుద్ల రాజిరెడ్డి, మండల యూత్ పార్టీ అధ్యక్షుడు వేముల సాయికుమార్, వంశీ, తిరుపతి నాయక్, మేకల రాజు, గుంటి స్వామి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు కల్లెపు అభినవశ్రీ, గొర్రె శివకుమార్‌లకు పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. రిటైర్డ్ మండల విద్యాధికారి ఇలాసాగరం వీరస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రస్తుత మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు వీరస్వామి తీసుకున్న చొరవను అభినందిస్తూ, మిగతా విద్యార్థులు కూడా ఇదే స్ఫూర్తితో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆడెపు శ్రీభవాని, జి. చారుదత్తు తదితరులతో పాటు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నేడు జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

వీణవంక, ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వము ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం కరీంనగర్లో జరిగే జైల్ భరో కార్యక్రమాకి మండలములోని రైతులు, వ్యవసాయ కార్మికులు,కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్,సి ఐ టి యు మండల ప్రధాన కార్యదర్శి పిల్లి రవి యాదవ్ లు అన్నారు.శనివారం వీణవంక వీణవంక మండల కేంద్రంలో జైలు భరో కరపత్రాన్ని సంపత్,రవియాద్ లు సి ఐ టి యు హామలీలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుక రావడం జరిగిందన్నారు. స్వేచ వాణిజ్యం పేరుతో ఇతర దేశాల నుండి 32 రకాల వస్తువులను దిగుమతి చేసుకునే ఒప్పందాన్ని నరేంద్ర మోడీ ఒప్పుకొని రైతులకు నష్టం కలిగే విధంగా చేశాడని విమర్శించారు.అందుకే దేశములో నీ రైతులు ,కార్మికులు,వ్యవసాయ కార్మికులను ఏకం చేసి సి ఐ టి యు ఆధ్వర్యంలో సమరశీల పోరాటాన్ని ఉధృతం చేసేందుకే ఈ జైలు భరో కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమములో నాయకులు వెంకటేష్, కొమురయ్య,మల్లయ్య,శంకర్ హమాలీ నేతలు శివ,రాజు,మర్రి రవి ,నాగరాజు,ఓదెలు ,తదితరులు పాల్గొన్నారు

కాకతీయ పాఠశాలలో ఘనంగా పండుగ బోనాల వేడుకలు

బోనాలతో అలరించిన చిన్నారులు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:జమ్మికుంట పట్టణంలోని కాకతీయ ఈ టెక్నో పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న బోనాల పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు డీజే,భక్తి నృత్యాలతో విద్యార్థినిలు వేపాకులు చేత పట్టుకొని బోనాలు నెత్తిన పెట్టుకొని,పోతురాజుల వేషాధారణలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కరస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం కూడా విద్యాసంస్థల బాధ్యత అని అన్నారు. తెలంగాణ బోనాల పండుగ మన సంస్కృతికి, గ్రామీణ జీవన విధానానికి అద్దం పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





హుజూరాబాద్ వార్త

జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం రోజున కరపత్రాన్ని ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు అఖిలభారత పిలుపుమేరకు నాటి భారత క్విట్ ఇండియా స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జైల్ భరో కార్యక్రమంలో వేలాదిగా కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు జైల్ భరో కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జమ్మికుంట పట్టణంలోఆగస్టు 10న జైల్ భరో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, కర్షకులు, కూలీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు వ్యతిరేకంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్ అమలైతే ఎనిమిది గంటల పనిదినం స్థానంలో 12 గంటల పనిదినం అమలయ్యే ప్రమాదం ఉందని, కనీస వేతనాల హక్కు బలహీనపడుతుందని, స్కీం వర్కర్లకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని, కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు కూడా హరించబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బాసిర సంపత్ రావు, మండల అధ్యక్షులు కాయిత లింగారెడ్డి,రైతు నాయకులు సిరికొండ పోచయ్య, సిరికొండ మధునయ్య, మారపల్లి కిరణ్, సల్ల సంపత్, జై మల్లేష్, పి రాజేందర్, జి రాజు, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:డా. బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉత్తమ్ కుమార్ రెడ్డిల అధ్యక్షతన కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని, నియోజకవర్గంలోని పలు కీలక సమస్యలను, అభివృద్ధి పనుల ఆవశ్యకతను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి నియోజకవర్గ సాగునీటి సమస్యలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా తీసుకెళ్లారు. కల్వల ప్రాజెక్టుకు రూ.70 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని, పేలుళ్ల కారణంగా దెబ్బతిన్న తనుగుల చెక్‌డ్యామ్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు అండగా నిలవాలని కోరారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్న నేపథ్యంలో.. తక్షణమే కన్నెపల్లి పంపులు ఆన్ చేసి హుజురాబాద్ ప్రజలకు త్రాగు, సాగు నీరు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఇసుక రవాణా కారణంగా రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయని, నియోజకవర్గంలో ఇసుక లభ్యత ఉన్నా.. రూ. 1,500కు దొరకాల్సిన ఇసుకను రూ. 7,500 వరకు విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి, మానకొండూర్ తరహాలో హుజురాబాద్ లోనూ ట్రాక్టర్లకు ఆన్‌లైన్ విధానం లేకుండా ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వైద్య పరంగా.. జమ్మికుంట మండలంలో బిపి, షుగర్ మందులు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వాటిని సరఫరా చేయాలని, అలాగే కమలాపూర్ బస్టాండ్‌కు హాస్పిటల్ స్థలం కేటాయించాలని కోరారు.



పశువుల సంతల మారిన రాజీవ్ రహదారి ?

ఆదమరిస్తే అనంత లోకాలకు !
పట్టించుకోని మున్సిపల్ అధికారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అత్యంత కీలకమైన రాజీవ్ రహదారి ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే, ఇది ప్రధాన రహదారా లేక పశువుల సంతనా అనే అనుమానం కలగకమానదు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా రోడ్డుపైనే తిష్టవేస్తున్న మూగజీవాల కారణంగా ఈ మార్గంలో ప్రయాణం ప్రాణాంతకంగా మారుతోంది. రోడ్డుపైనే యథేచ్ఛగా పశువుల సంచారం...పట్టణంలోని రాజీవ్ రహదారిపై ప్రధాన కూడళ్లలో పదుల సంఖ్యలో ఆవులు, గేదెలు గుంపులు గుంపులుగా రోడ్డు మధ్యలో నిలబడుతున్నాయి. రాత్రి వేళల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ, పశువులు యథేచ్ఛగా రోడ్డుపైనే సంచరిస్తున్నాయి. కొన్ని పశువులు రోడ్డు మధ్యలోనే పడుకుని ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ట్రాఫిక్ కష్టాలు ప్రమాదాల భయం

ప్రధాన రహదారిపై పశువుల అడ్డగింత కారణంగా నిత్యం ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ప్రయాణికులు తమ వాహనాలను మలుపులు తిప్పుతూ, బ్రేకులు వేస్తూ చాలా కష్టపడి ప్రయాణించాల్సి వస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో, వెలుతురు తక్కువగా ఉన్నప్పుడు రోడ్డు మధ్యలో పడుకున్న పశువులు కనిపించక, ద్విచక్ర వాహనదారులు వాటిని ఢీకొట్టి ప్రమాదాల బారిన పడే అవకాశాలున్నాయి. గతంలో ఇలాంటి ఘటనల్లో పలువురు తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

పట్టణ నడిబొడ్డున ఇంత ఘోరమైన పరిస్థితి ఉన్నా, మున్సిపల్ అధికారులు కానీ, సంబంధిత శాఖల వారు కానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. రోడ్లపై తిరుగుతున్న పశువులను పట్టుకుని, వాటి యజమానులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపైకి వదిలేసి, ఇతరుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా అధికారులు మూగప్రేక్షకుల్లా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తక్షణ చర్యలు అవసరం

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పోలీసులు స్పందించి, రాజీవ్ రహదారిపై పశువుల సంచారాన్ని నియంత్రించడానికి తక్షణ చర్యలు చేపట్టాలి. రోడ్లపై తిరుగుతున్న పశువులను పట్టుకుని గోశాలలకు తరలించాలని, అలాగే వాటి యజమానులను గుర్తించి భారీ జరిమానాలు విధించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. చిన్నపాటి నిరక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని, త్వరగా సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీవాణి కళాశాలలో ఘనంగా బోనాలు.. గోరింటాకు సంబరాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్‌లోని శ్రీవాణి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం బోనాలు, గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై, రంగురంగుల బోనాలను అలంకరించి తీసుకొచ్చారు. అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు జానపద నృత్యాలు, పాటలతో అలరించారు. సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గోరింటాకు సంబరాల్లో భాగంగా విద్యార్థినులు ఒకరి చేతికి ఒకరు గోరింటాకు పెట్టుకుంటూ సందడి చేశారు. వివిధ రకాల డిజైన్లతో చేతులను అలంకరించుకుని ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ శశాంక్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు



అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ఐపీఎస్ విద్యార్థి సత్తా
స్టాండింగ్ లాంగ్‌జంప్‌లో మోహన్‌రావుకు కాంస్యం

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి జె. మోహన్‌రావు ప్రతిభ చాటాడు. హనుమకొండలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ తెలంగాణ కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్6 బాలుర స్టాండింగ్ లాంగ్‌జంప్ విభాగంలో పాల్గొని కాంస్య పతకం సాధించాడు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి మోహన్‌రావు పతకం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో పతకం సాధించిన మోహన్‌రావును పాఠశాల చైర్మన్ మాటేటి



సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారికి నాణ్యమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ, సాధనతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మోహన్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. మోహన్ రావుకు శిక్షణ అందించిన కోచ్ సత్యనారాయణను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థి విజయానికి కృషి చేసిన కోచ్ సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీ లు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

పర్యావరణ సమతుల్యతకు చెట్లే ఆధారం
ఇండియా మిషన్ హై స్కూల్ కరస్పాండెంట్ ధనుంజయ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:పర్యావరణ సమతుల్యతకు చెట్లే ఆధారం అని ఇండియా మిషన్ హై స్కూల్ కరస్పాండెంట్ ధనుంజయ రెడ్డి సూచించారు. శనివారం ఇండియా మిషన్ హై స్కూల్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియా మిషన్ హై స్కూల్ కరస్పాండెంట్ ధనుంజయ రెడ్డి, ప్రిన్సిపల్ జయరాజ్ స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను నిలబెట్టడంలో చెట్లు, మొక్కల పాత్ర అమూల్యమైనదని చెప్పారు. నేటి తరం విద్యార్థులకు



వీటి ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ప్రతీ ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి దానిని కాపాడే బాధ్యత స్వీకరించాలని పిలుపునిచ్చారు. చెట్ల ద్వారా మనకు స్వచ్ఛమైన గాలి, చల్లని నీడ, సమయానికి వర్షాలు, జీవవైవిధ్యం లభిస్తాయని, కాబట్టి వాటిని రక్షించుకోవడం అందరి ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణలో రకరకాల మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ చర్యలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. నాటిన ప్రతి మొక్కకు నిత్యం క్రమం తప్పకుండా నీరు పోస్తూ వాటిని జాగ్రత్తగా పెంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనూష, జ్యోతి, ప్రేమలత, రాజ్యలక్ష్మి, శ్యామల, ప్రశాంత్, పీఈటీ అశోక్ లతో పాటు విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాలుపంచుకుని పరిసరాల్లో మొక్కలు నాటారు.



చదువుకు 'భగవతీ' చేయూత
80 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



పేద విద్యార్థుల చదువుకు అండగా నిలిచేందుకు శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ముందుకొచ్చింది. కుంద నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మొగల్ పహాడ్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు ఐడీ కార్డులు, ట్రైలు, బెల్టులు, నోట్‌బుక్స్, పెన్నులను సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్ మాట్లాడుతూ.. విద్య జీవితాన్ని మార్చే గొప్ప శక్తి అని, విద్యార్థుల చదువుకు తమవంతు సహకారం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెతుకు సుభాషిణి మాట్లాడుతూ.. విద్యా సామగ్రి విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని, సేవా కార్యక్రమం చేపట్టిన శ్రీ భగవతీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెట్టెం శ్రీనివాస్, బుద్ధె సతీష్, భూక్యా రవి నాయక్, కాంతాల రామ్‌చంద్రారెడ్డి, నస్పూరి రమేష్, దువాసి సాయి వినోద్ తదితరులు, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ
కృష్ణవేణి స్కూల్స్‌లో ఘనంగా ఆషాఢ మాస బోనాలు
సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినుల సందడి
భక్తిగీతాలు, నృత్య ప్రదర్శనలతో అలరించిన చిన్నారులు
భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయాలి
పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని కృష్ణవేణి స్కూల్స్ గోదావరిఖని,





ఎన్టీపీసీ క్యాంపస్‌లలో శనివారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అమ్మవారిపై భక్తితో పాటు మన సంస్కృతి, ఆచార వ్యవహారాలను భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు మన పండుగల విశిష్టతను తెలుసుకొని సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన భక్తిగీతాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో అకాడమిక్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాళ్లు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులను కరస్పాండెంట్ అభినందించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

నారాయణపూర్ రిజర్వాయర్ కు మహర్దశ

- రిజర్వాయర్ అభివృద్ధికి రూ.20కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి

గంగాధర,ప్రభాతవార్త:



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా ఉన్న గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు మహర్దశ పట్టింది. ఇక్కడి నిర్వాసితులకు పరిహారం చెల్లించడంతో పాటు, రిజర్వాయర్,గ్రావిటీ కాలువల పూర్తి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్రభారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధికి రూ.20 కోట్లు మంజూరు చేయించారు.ఇందులో భాగంగా కట్ట మరమత్తు, గ్రావిటీ కాలువల పూర్తి,బండ్ పటిష్టం చేయడం వంటి పనులను చేయనున్నారు.నిధులు మంజూరు కావడంతో రిజర్వాయర్ పనులు వేగవంతం కానున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే చొప్పదండి నియోజకవర్గంతో పాటు, ప్రక్క నియోజకవర్గంలో ప్రత్యక్షంగా సుమారు 49,500 ఎకరాలకు సాగునీరు అందనుంది. అలాగే రిజర్వాయర్లో బ్యాలెన్సింగ్ నీటి ద్వారా భూగర్భ జలాలు పెరిగి మరో లక్ష ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. అంతేకాకుండా కట్టకింద ముంపునకు గురవుతున్న ఇండ్లకు, భూములకు పరిహారం అందజేయడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇప్పటికే రూ. 23.50 కోట్లు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.... చొప్పదండి నియోజకవర్గం లోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందించడానికి రూ. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. కట్ట అభివృద్ధి, బండుపటిష్టం, గ్రావిటీ కాల్వల పూర్తి చేయడానికి మరో రూ. 20 కోట్లు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

ఈ రహదారి పట్టించుకోరా ? అద్వాన్నంగా కరీంనగర్-రాయపట్నం రాష్ట్ర రహదారి

-అడుగడుగునా గుంతల మయం
-ప్రయాణికులకు నరక కూపం
- ఏళ్ల క్రితం వేసిన రోడ్డు చిద్రం అవుతున్న వైనం

చొప్పదండి,ప్రభాతవార్త:



ఒకప్పుడు రాష్ట్రంలోనే ప్రధాన రహదారి... నేడు ఎవరికి అక్కరలేని రహదారి అయింది.. ఈ రహదారి గతంలో కోదాడ - రాయపట్నం అతి పురాతన రాష్ట్ర రహదారి. కానీ ఈ రహదారిని మాత్రం పట్టించుకునే నాధుడే లేకపోవడంతో నేడు కరీంనగర్ నుండి రాయపట్నం వరకు అడుగడుగునా రోడ్డు గుంతల మయం అయి ప్రయాణికుల ప్రాణాలను తోడేస్తుంది. ఒకప్పుడు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ రహదారి నేడు ఆలనా పాలనా లేక అంధకారంగా తయారయింది. హైదరాబాద్ నుండి రామగుండం మీదుగా మంచిర్యాల రహదారి జాతీయ రహదారి చేయడంతో ఈ రోడ్డు ప్రాధాన్యత కోల్పోయింది. మరో ప్రక్క కరీంనగర్ జగిత్యాల రోడ్డును కూడా జాతీయ రహదారిగా చేయడంతో రెండింటి మధ్యలో ఉన్న చొప్పదండి రహదారి మాత్రం ఎవరికీ పట్టని రోడ్డుగా మారిపోయింది. రెండు జాతీయ రహదారులను చేసిన కేంద్ర ప్రభుత్వం అతి పురాతన రాష్ట్ర రహదారి చొప్పదండి నుండి రాయపట్నం వరకు కేవలం 60 కిలోమీటర్లను జాతీయ రహదారి లింకులో కలిపినట్లయితే జాతీయ రహదారిగా కరీంనగర్, చొప్పదండి, ధర్మారం, ఎండపల్లి, వెల్గటూర్, ధర్మపురి మండలాలకు ఎంతో ఉపయోగంగా మారి వ్యాపార వాణిజ్యపరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం వస్తే సరే ఇక ఏముంది గుంతలమయమైన రోడ్డు ప్రాణాంతకంగా మారి నీరు నిలువ ఉన్న గుంతల్లో ద్విచక్ర వాహనదారులు, నాలుగు చక్రాల వాహనదారులు ఆ గుంతలలో పడి ఆసుపత్రుల పాలు అవుతున్నారు. తాత్కాలికంగా భూతాలను పూడుస్తున్న మళ్లీ మట్టి వెళ్లిపోయి పెద్ద పెద్ద గుంతలుగా మారి ప్రయాణికులను ప్రమాదాలకు గురిచేస్తుంది. ముఖ్యంగా నగునూరు ప్రాంతంలో, రుక్మాపూర్ ప్రాంతంలో, కొలిమికుంట ప్రాంతంలో, చొప్పదండి లోని రోడ్డాం, గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ ప్రాంతంలో, ఆర్నకొండ ప్రాంతంలో, ధర్మారం మండలం కమ్మర్ఖాన్పేట్ ఎక్స్ రోడ్, మల్లాపూర్, బంజేరుపల్లి, కటికనపల్లి, ధర్మారం ప్రాంతాలలో రోడ్డు పూర్తిగా చెడిపోయి ప్రయాణికులకు నరకాన్ని చూపిస్తుంది. ఇప్పటికైనా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఈ రోడ్డుపై ప్రత్యేక చొరవ చూపి ఈ రహదారిని జాతీయ రహదారిలో కలిపి ఈ ప్రాంత వాసులకు మేలు చేయాల్సిందిగా ఈ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

చొప్పదండి సిద్ధార్థ హై స్కూల్లో ఫాదర్స్ డే వేడుకలు

నర్సింహారెడ్డి సేవలు మరువ లేనివి : చైర్మన్ శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి సిద్ధార్థ విద్యాసంస్థల ఫౌండర్ కీర్తిశేషులు దాసరి నరసింహారెడ్డి ఘనంగా ఫౌండర్స్ డే వేడుకలు శనివారం నిర్వహించారు. సిద్ధార్థ వ్యవస్థాపకులు కీర్తిశేషులు దాసరి నరసింహారెడ్డి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం వేడుకలను ప్రిన్సిపాల్, టీచర్స్, స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల వ్యవస్థాపకులు దాసరి నరసింహారెడ్డి 1996లో సిద్ధార్థ విద్యాసంస్థలను ప్రారంభించారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా అనేకమైన సేవలను, విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని, విద్యా దృక్పథాన్ని, విద్యార్థుల భవిష్యత్తుపై ఆయనకున్న ప్రత్యేక శ్రద్ధను గుర్తుచేసుకున్నారు. విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యత, మానవతా దృక్పథాన్ని పెంపొందించే సాధనంగా ఉండాలనే ఆయన ఆశయాలను కొనియాడారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు అనే నమ్మకంతో నాణ్యమైన విద్యను అందించేందుకు దాసరి నరసింహారెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన నెలకొల్పిన విద్యా విలువలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సిద్ధార్థ పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు.

అల్ఫోర్స్ పాఠశాలలో ఆషాడ మాసం మెహంది వేడుకలు

మల్యాల, ఆగస్టు 8 ,ప్రభాతవార్త:



మల్యాల అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం ఆషాడ మాసం మెహంది వేడుకలను ఘనంగా నిర్వహించారు, పాఠశాలకు చెందిన విద్యార్థులందరూ గోరింటాకు పెట్టుకొని ఆనందకరమైన సమయాన్ని గడిపారు, ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం చాలా ప్రత్యేకమైన సంప్రదాయమని, ఇది గౌరీ దేవి అనుగ్రహం, సౌభాగ్యం తో పాటు వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలను నివారించడానికి ఆచరిస్తారని అన్నారు, కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

చొప్పదండి వార్త



పాఠశాలల్లో ఆషాడ మాసం బోనాల పండుగ

మల్యాల,ఆగస్టు8, ప్రభాతవార్త:



ఆషాడ మాసం ముగింపు సందర్భంగా శనివారం మల్యాల మండలంలో పలు పాఠశాలలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా,లంబాడిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పోచమ్మ తల్లికి విద్యార్థులు వండిన బోనాలను నెత్తిన పెట్టుకొనిడప్పు చప్పుళ్లతో, పోతరాజు, పులి వేషధారణలో ఊరేగింపు అనంతరం పోచమ్మకు బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరాటి సంధ్యారాణి, పాఠశాల హెడ్ మాస్టర్ రవీందర్, కాంగ్రెస్ నాయకులు మరాటి సత్తయ్య పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్ గా కోల రమేష్

రామడుగు, ప్రభాతవార్త:



రామడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గాన్ని శనివారం ప్రకటించారు. చైర్మన్గా దేశరాజు పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోల రమేష్ ను నియమించారు. డైరెక్టర్లుగా బండ లక్ష్మారెడ్డి, తోట రవీందర్, కాడే సుమిత్ర, దుబ్బాసి రామస్వామి, కట్ల శంకరయ్య, నెట్టు కొమరయ్య, పబ్బతి మల్లారెడ్డి, ఆడెపు రంగయ్య, గంట్ల మహేందర్‌రెడ్డి, పల్లెలత,కడారి రాయుడు, మాను పాటి స్వామి లను డైరెక్టర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కోల రమేష్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో చైర్మన్గా నియమించినందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ సర్కార్ కొత్త పెన్షన్ నిభందనలను పునఃసమీక్షించుకోవాలి

- కొత్త పెన్షన్ నిబంధనలతో పేదలకు తీవ్ర అన్యాయం
- నిబంధన పేరిట పెన్షన్లలోకోత పెడితే ఊరుకోం
- బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్

చొప్పదండి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ సర్కార్ కొత్త పెన్షన్ నిబంధనలను మార్పు చేయాలని అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం చొప్పదండి లో విలేకరులతో మాట్లాడుతూ నరేష్ మాట్లాడుతూ ప్రత్యేకంగా 70 సంవత్సరాలు 57 నిండిన వారికి మాత్రమే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం అత్యంత అన్యాయమైన నిర్ణయం అన్నారు. సంవత్సరాల వయస్సు దాటిన ఎంతో మంది పేద వృద్ధులు పని చేయలేని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని, అలాంటి వారిని పెన్షన్కు దూరం చేయడం సంక్షేమ ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధం అన్నారు. వృద్ధాప్య పెన్షన్ అర్హత వయస్సును 70 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వితంతు మహిళలకు 40 సంవత్సరాల వయోపరిమితి విధించడం కూడా పూర్తిగా అన్యాయమని, భర్తను కోల్పోయిన మహిళ ఏ వయస్సులో ఉన్నా ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉందని, అందువల్ల వితంతు పెన్షన్కు ఎలాంటి వయోపరిమితి లేకుండా అర్హులైన ప్రతి వితంతు మహిళకు పెన్షన్ అందించే లా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్చేశారు. ప్రభుత్వం ప్రకటించిన అర్హత నిబంధనలను కూడా పునఃసమీక్షించి, నిజమైన పేదలకు న్యాయం జరిగేలా తక్షణమే సవరణలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

పేదలకు చేయూత పెన్షన్లకు దరఖాస్తులు

-అన్ని గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో కాంగ్రెస్ కార్యకర్తలు

వేములవాడ రూరల్ ,ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, డయాలసిస్ పేషెంట్లు, ఇతర అర్హులైన పేదప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఈ నెల 15వ తేదీ నుంచి చేయూత పెన్షన్ పథకాలకు దరఖాస్తులు స్వీకరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పేద ప్రజలకు అందుబాటులో ఉండి దరఖాస్తుల ప్రక్రియపై అవసరమైన సమాచారం, సహాయ సహకారాలు అందించాలని కోరారు.పెన్షన్లతో పాటు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్య సమస్యల తో బాధపడుతున్న పేదలకు ఎల్ఓసీలు మంజూరు చేయించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి పనిచేయాలని ఆది శ్రీనివాస్ సూచించారు. ప్రజలకు ఏ సమాచారం లేదా సహాయం అవసరమైనా గ్రామాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలను సంప్రదించి సహాయం పొందాలని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని కోరారు.

పిఎసిఎస్ పాత పాలకవర్గాలకే బాధ్యతలు

- హైకోర్టు కీలక తీర్పుజీఓ 597 రద్దు.

- నూతన ఎన్నికల వరకు పాత కమిటీలే కొనసాగింపు

వేములవాడ రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్) పాలకవర్గాల రద్దు, పర్సన్‌ఇన్‌చార్జ్ (పిఐసి) కమిటీల నియామకంపై నడచిన సుదీర్ఘ వివాదంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. చట్టబద్ధంగా కొత్త ఎన్నికలు నిర్వహించే వరకు లేదా చట్టప్రకారం తదుపరి నిర్ణయం తీసుకునే వరకు, ఇప్పటికే ఎన్నికైన పాత పాలకవర్గాలే బాధ్యతల్లో కొనసాగుతాయని స్పష్టం చేసింది. వేములవాడ రూరల్ పరిధిలోని పిఎసిఎస్ పాలకవర్గాలు కూడా ఈ తీర్పుతో తిరిగి బాధ్యతలు చేపడుతుండటంతో స్థానిక సహకార వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.జీఓ 597 రద్దు.. జీఓ 199 జారీగతంలో రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్ ఎన్నికైన పాలకవర్గాలను తొలగిస్తూ, వాటి స్థానంలో ప్రత్యేక అధికారులతో కూడిన పర్సన్‌ఇన్‌చార్జ్ (పిఐసి) కమిటీలను నియమిస్తూ బి.వీ.ళ్ళి.వ్ని. 597ను జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ పలువురు పిఎసిఎస్ అధ్యక్షులు, డైరెక్టర్లు హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం జీఓ అమలుపై మధ్యంతర నిలుపుదల విధించింది.కోర్టు విచారణ, కఠిన వైఖరి నేపథ్యంతో ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షి ంచుకుంది. జీఓ 597ను ఉపసంహరించుకుంటూ నూతనంగా బి.వీ.ళ్ళి.వ్ని. 199 ను జారీ చేసింది. దీని ఆధారంగా సహకార శాఖ రిజిస్ట్రార్ జిల్లా అధికారులకు మెమో జారీ చేస్తూ, ఎన్నికైన పాత పాలకవర్గాలను తిరిగి విధుల్లో కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజాస్వామ్య హక్కులకు లభించిన విజయంప్రభుత్వం పాత జీఓను వెనక్కి తీసుకున్న విషయాన్ని నమోదు చేసుకున్న హైకోర్టు, తదుపరి విచారణలో పాత కమిటీల కొనసాగింపుపై పూర్తి స్పష్టత ఇచ్చింది. ఈ తీర్పుతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పిఎసిఎస్ పాలకవర్గాల ప్రతినిధులతో పాటు వేములవాడ రూరల్ ప్రాంత పిఎసిఎస్ సభ్యులకు పెద్ద ఊరట లభించింది.సహకార రంగ విశ్లేషకులు మరియు పిటిషనర్లు ఈ తీర్పును స్వాగతించారు. ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే న్యాయస్థానాల్లో నిలబడవని ఈ ఘటన నిరూపించిందని, సహకార సంఘాల స్వయంప్రతిపత్తిని కాపాడటానికి ఈ తీర్పు దోహదపడుతుందని స్థానిక నేతలు పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం నామినేటెడ్ కమిటీలను వేయాలనుకున్నా, అది కేవలం చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించి మాత్రమే సాధ్యమవుతుందని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

తడగొండలో బీజేఆర్ వ్యవసాయ కళాశాల విద్యార్థుల పి ఆర్ ఏ డ్రోన్ ప్రదర్శన

బోయిన్ పల్లి , ప్రభాతవార్త:





సిరిసిల్ల బి.జె.ఆర్. వ్యవసాయ కళాశాల తుది సంవత్సరం విద్యార్థులు ఆర్ఏడబ్ల్యుఈ కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ ద్రోన్ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థినులు సాయి చందన, శ్రీనివేదిత, కిరణ్ స్వాత్మిక, వర్షిణి, నిరంజన రైతులతో కలిసి సోషల్ మ్యాపింగ్, రీసోర్స్ మ్యాపింగ్, ప్రాబ్లమ్ మ్యాట్రిక్స్ ద్వారా గ్రామ వ్యవసాయ సమస్యలను గుర్తించారు.ఈ కార్యక్రమానికి టి ఆర్ వి కె కోఆర్డినేటర్ డా. ఆర్. సాయి కుమార్, సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ వెంకటేష్, గుడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీ ప్రతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ద్రోన్ ప్రదర్శన రైతులను ఆకట్టుకుంది. పంటల్లో మండుల పిచికారీ, పంట ఆరోగ్య పరిశీలన, వనరుల నిర్వహణలో ద్రోన్ వినియోగాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా చూపించారు. దీనివల్ల సమయం, పెట్టుబడి, శ్రమ ఆదా అవుతుందని వివరించారు.

వేములవాడ వి.ఆర్.ఆర్. రైస్ మిల్లుపై చర్యలేవి ?

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వినోద్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడకు చెందిన బీజేపీ నాయకుని కుటుంబానికి సంబంధించిన వి.ఆర్.ఆర్.రైస్ మిల్లుపై అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వినోద్ ప్రశ్నించారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిల్లుకు సంబంధించిన అక్రమాలపై ఫిర్యాదులు, ఆధారాలు సమర్పించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం వెనుక కారణమేంటని ప్రశ్నించారు.మిల్లు యజమాని ప్రభుత్వానికి 1,232.773 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ధాన్యం ఇవ్వాల్సి ఉందని, ధాన్యం సుమారు రూ.4 కోట్ల విలువ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని ఆధారాలతో అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బీజేపీ నాయకుడి కుటుంబానికి చెందిన మిల్లు కావడంతోనే అధికారులు చర్యలకు వెనకడుగు వేస్తున్నారా..? అధికారులకు, మిల్లు యజమానికి మధ్య ఏదైనా అంతర్గత ఒప్పందం ఉందా..? అని వినోద్ నిలదీశారు.ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించిన ఆయన.. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీఎంఆర్ బియ్యానికి సంబంధించిన బకాయిలను మిల్లు యజమాని నుంచి వసూలు చేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, అవసరమైతే నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైస్ మిల్లుల్లో జరుగుతున్న అవకతవకలపై నిరంతరం ఉద్యమిస్తామని వినోద్ తెలిపారు. ఆరుగాలం శ్రమించి బుక్కెడు బువ్వను అందిస్తున్న రైతన్నకు అండగా నిలుస్తామని, అవినీతి, అక్రమాలపై నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు.

వేములవాడ వార్త

విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలి

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:



విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలని సర్పంచ్ నరేష్‌నాయక్ అన్నారు. మండలంలోని మరిమడ్ల గ్రామంలో ఏకలవ్య గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి హాజరైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థులు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. గిరిజన ప్రాంతాల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవలన్నారు. అంతకుముందు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్ఎస్ యాదవ్,వైస్‌ప్రిన్సిపల్ భవన , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా కట్ట గోవర్ధన్ గౌడ్ నియామకం

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండలంలోని మానవాడ గ్రామానికి చెందిన మానువాడ గ్రామసర్పంచ్ కట్ట గోవర్ధన్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా సర్పంచ్ ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఏటి. యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎటి యాదవ్ మాట్లాడుతూ సర్పంచ్ ఫోరం బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు సర్పంచ్ కట్ట గోవర్ధన్ తెలిపారు. ఆయన నియామకం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని కల్పించాలి

- రోజువారి వేతనం 600 రూపాయలు చెల్లించాలి

- సిపిఎం మండల కార్యదర్శి గురిజాల శ్రీధర్

బోయిన్ పల్లి,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్ ఆధ్వర్యంలో జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ తక్షణమే నూతనచట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని అమలు చేయాలని ఉపాధి కూలీలకు 200 రోజుల పనిదినాలని కల్పించాలని,600 రూపాయల రోజువారి వేతనం పెంచాలని కోరారు.ఈనెల 10వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా అంబేద్కర్‌చౌరస్తా వద్ద భారీఎత్తున ధర్నా నిర్వహించినట్లు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వ్యవసాయ ఉపాధి కార్మికులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

ఆదివారహస్వామి జయంతోత్సవాలను విజయవంతం చేయండి

23 నుంచి 26 వరకు ఉత్సవ వేడుకలు,25న కళ్యాణ మహోత్సవం

ఆలయ చైర్మన్ దామోదర్

రామగిరి ప్రభాతవార్త



శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ అన్నారు.పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో స్వయంభూ శ్రీ ఆదివరాహస్వామి జయంతోత్సవాలను ఈనెల 23 నుంచి 26 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంతారెడ్డి, ప్రధాన అర్చకులు వరప్రసాదాచార్యులు కోరారు. మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి క్షేతం వద్ద స్వామి వారి జయంతోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. 23న విష్ణుసహస్రనామ పారాయణం, అంకురార్పణ, రక్షాబంధనం, మృత్సంగ్రహణం; 24న నిత్యాభిషేకం, గోపూజ, ఆదివరాహ హోమం చేపడతామన్నారు. 25న స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. 26న జయంతి సందర్భంగా అష్టోత్తర శతనామావళి, 108 కలశాలతో అభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలంగాణతోపాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఏర్పాట్లు చేస్తున్నామని.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెకర్లు పాల్గొన్నారు.

ఆరెంద జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అభినందనలు

ఘనంగా ఆషాఢ గోరింటాకు వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం ఆరెంద గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో పాఠశాల పట్ల ఆసక్తి, క్రమశిక్షణ, క్రమం తప్పకుండా హాజరయ్యే అలవాటును పెంపొందించే ఉద్దేశంతో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జూలై నెలలో ఒక్కరోజు కూడా గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు అభినందించారు. విద్యార్థుల హాజరును ప్రోత్సహించేందుకు వారికి పెన్నులను బహుమతులుగా అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరై చదువుపై శ్రద్ధ చూపాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఇతర విద్యార్థుల్లోనూ పాఠశాల హాజరుపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆషాఢమాసం సందర్భంగా పాఠశాలలో ప్రత్యేకంగా గోరింటాకు వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని సంప్రదాయబద్ధంగా గోరింటాకు పెట్టుకున్నారు. ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకునే సంప్రదాయం, దాని ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తూ ఈ వేడుకను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆనందంగా గడపడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు, ఉపాధ్యాయులు వోడ్నాల సహేందర్, సువార్త, శ్రీవాణి, పద్మజ, మమత, శ్రీలత పాల్గొన్నారు.

మంథని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన గోదావరిఖని ఏసీపీ



మంథని ప్రభాతవార్త:వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని మంథని పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ ఎం.రమేష్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు,కీలక రికార్డులు,కేసు ఫైళ్లను పరిశీలించారు. పెండింగ్ ఫిర్యాదులు, కేసులను సకాలంలో పరిష్కరించాలని, సిసి టిఎన్ఎస్ లో కేసులు, ఇతర వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన దర్యాప్తు చేపట్టి,కోర్టులతో సమన్వయంతో పనిచేస్తూ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, బాధితులకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఏసీపీ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు.ఈ తనిఖీలో మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ పాల్గొన్నారు.

రూ.75వేల ఎల్ఓసి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రానికి చెందిన గుర్రం వరలక్ష్మి అనే అనారోగ్య బాధితురాలి చికిత్స కోసం రూ.75వేల ఎల్ ఓ సి మంజూరు అయ్యింది. మోకాలుకు సంబంధించిన చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేరి, వైద్య ఖర్చుల కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సి ఎం ఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సి ఎం ఆర్ ఎఫ్ కింద రూ.75వేల ఎల్ ఓ సిని మంజూరు అయ్యింది. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకుడు గుర్రం వరలక్ష్మి కుటుంబ సభ్యులకు ఈ ఎల్ ఓ సిని శనివారం అందజేశారు. ఎల్ ఓ సిని మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా వరలక్ష్మి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

400 మీటర్ల పరుగు పందెంలో ఆనందికి స్వర్ణ పతకం

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి నల్లవెల్లి ఆనంది

రామగిరి ప్రభాతవార్త



కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించుచున్న నల్లవెల్లి ఆనంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.హనుమకొండలోని జేఎన్ఎం స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ఐదో తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్లో కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది ప్రతిభ చాటింది. 18 సంవత్సరాల విభాగంలో నిర్వహించిన 400 మీటర్ల పరుగు పందెంలో 56 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణ పతకం సాధించింది.ఈ విజయంతో ఆనంది 21వ జాతీయ యువ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైంది. పంజాబ్‌లో నిర్వహించున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనుంది.కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి-శంకర్ దంపతుల రెండో కుమార్తె అయిన ఆనంది ప్రస్తుతం కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గతంలోనూ జాతీయ, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించిన ఆమె, తాజాగా రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించి మరోసారి సత్తా చాటింది.ఆనంది జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో కమాన్‌పూర్ మండల ప్రజలు, కళాశాల అధ్యాపకులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

మంథని వార్త



మృతి చెందిన కిరణ్ కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేత

-ఆపదలో అండగా నిలిచిన ఉపాధ్యాయులు

రామగిరి ప్రభాతవార్త



ఆపదలో ఉన్న విద్యార్థిని కుటుంబానికి అండగా నిలిచి కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మానవత్వాన్ని చాటుకున్నారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మైలగని కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, ఆయన కుమార్తె శాన్విక కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎంపీపీఎస్, జెడ్పీబీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు ముందుకొచ్చారు. శాన్విక ప్రస్తుతం కల్వచర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తోంది. ఆమె కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రెండు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సమష్టిగా రూ.15,000 ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. విద్యార్థుల చదువుతో పాటు వారి కుటుంబాల సంక్షేమం పట్ల కూడా తాము బాధ్యతగా ఉంటామని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కష్టకాలంలో విద్యార్థిని కుటుంబానికి చేయూతనందించిన ఉపాధ్యాయుల సేవాభావాన్ని పలువురు అభినందించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు ఉన్న ఆత్మీయతకు ఈ సహాయం నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, దేవేందర్, వేణుగోపాల్, రవి, కిష్టయ్య, పద్మావతి, సాధన, దివ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు చిత్రపటాలను పంపిణీ చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో గల మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న పటేల్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు చిత్రపటాలను మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ చేతుల మీదుగా మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులకు అందజేశారు.స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా ఆయన ప్రజలకు విశిష్ట సేవలు అందించారని ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు తమకు అందిన చిత్రపటాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలకు తీసుకెళ్లి, ఆయా గ్రామాల సర్పంచ్‌లకు స్వయంగా అందజేసి ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు చిత్రపటాన్ని సగౌరవంగా ఏర్పాటు చేసి, ఆయన ప్రజా జీవితంలో చేసిన విశేష సేవలను నిరంతరం స్మరించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామమూర్తి, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు బండారి సదానందం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదేలు, తీగల సమ్మయ్య, అంబీరు శ్రీనివాస్, గొరై నరేష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

గొల్లపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త):

మండలంలోని గుంజపడుగులో జరిగిన ఘటనలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మాల సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను సహించబోమని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఘటనపై ఇప్పటికే కేసు నమోదైన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును వేగవంతం చేయాలని, నిందితుడిని చట్టప్రకారం వెంటనే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలు, కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించడంతో పాటు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల సంఘం నాయకులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఈసీ



సభ్యుడు నల్ల శ్యాం, మండల మాల సంఘాల జేఏసీ కన్వీనర్ కడారి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు జనుప వెంకటేష్, మండల అధ్యక్షుడు పొనగంటి రాజారత్నం, మాజీ అధ్యక్షుడు మ్యాధరి రమేష్, మండల ఉపాధ్యక్షుడు భూపతి, సలహాదారు జనుప లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ధర్మపురి,ప్రభాతవార్త



విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని దోనూర్ గ్రామ సర్పంచ్ దాసరి పురుషోత్తం అన్నారు. ధర్మపురి మండలం,దోనూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను మండల విద్యాధికారిని సీతాలక్ష్మి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని, విద్యార్థులు ఇట్టి అవకాశాలను సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న ప్రియ, ధర్మపురి ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింహులు , గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తగిలి గొర్రెలు మృతి

బుగ్గారం ప్రభాతవార్త



మండలంలోని బుగ్గారం గ్రామంలో శనివారం రోజున వి ద్యుత్ షాక్‌కు తగిలి రెండు గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన పరమాల లచ్చన్నకు చెందిన రెండు గొర్రెలు గోపు లాపూర్ రూట్‌లోని టవర్ సమీ పంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాయి.ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలపడం జరిగింది.మృతి చెందిన రెండు గొర్రెల విలువ దాదాపు రూ.45000 వేల వరకు ఉంటుందని బాధితుడు పరమాల లచ్చన్న తెలి పారు. విద్యుత్ షాక్ కారణంగా నష్టపోయిన తనకు న్యాయం చేసి, నష్ట పరిహారం అందించాలని ఆయన అధికారులను కోరారు.

గురుకుల కళాశాలలో ముగిసిన ఎక్సెల్ వర్క్‌షాప్

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురిలోని మహాత్మా జ్యోతిబా ఫూలే పురుషుల గురుకుల డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహించిన మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ వర్క్‌షాప్ ముగిసింది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శాతవాహన విశ్వవిద్యాలయం సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమలా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ. సంజీవ్ రాజు డేటా ఎంట్రీ, డేటా ఆర్గనైజేషన్, మేనేజ్‌మెంట్ గురించి వివరించగా,శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ. రవికుమార్ ఎక్సెల్ ఫంక్షన్స్, అడ్వాన్స్‌డ్ ఎక్సెల్‌లో కృత్రిమ మేధ వినియోగం పై అవగాహన కల్పించారు.కార్యక్రమ కన్వీనర్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎ. వనిత ఎక్సెల్ ప్రాధాన్యతను వివరించారు.అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాధా కిషన్, అధ్యాపకులు పాల్గొన్నారు.



రాజేశ్వరరావును పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రామభద్రునిపల్లికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరుకంటి రాజేశ్వరరావు ఇటీవల గుండెకు స్టెంట్ వేయించు కోగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం రాజేశ్వరరావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇరుగురాల ఆనందం, లోక మల్లారెడ్డి, గాజుల గంగాధర్, సాయిని రవి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, కుంటాల శ్రీనివాస్, గోలి సంజీవరెడ్డి, షేక్ షకీల్, నాగుల రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

పెగడపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు పెగడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు రాజారాంపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు. వివిధ కారణాలతో మృతి చెందిన కోరే రామయ్య, బండారి పోచయ్య, ఇస్లావత్ లాలా నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందేలా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని నాయకులు తెలిపారు. అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒరుగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, పూసాల తిరుపతి, రాజారాంపల్లి సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, ఉపసర్పంచ్ మహేందర్, డైరెక్టర్లు చాట్ల విజయ భాస్కర్, లింగంపల్లి మహేష్, చెట్ల కిషన్, అంజి నాయక్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, రాజేందర్ రెడ్డి, శ్రీను, నరేష్, తిరుపతి, శేఖర్, రాజేష్ నాయక్, స్వామి, అశోక్, శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సుశీల మృతికి కొప్పుల ఈశ్వర్ సంతాపం

పెగడపల్లి, ప్రభాతవార్త: పెగడపల్లి: మండలానికి చెందిన వెలుగు దినపత్రిక పాత్రికేయుడు మాసూరి నాగరాజు, మాచూరి హరికృష్ణ, ప్రార్థసారధి, శ్రీనివాస్ మాతృమూర్తి సుశీల అకాల మృతి పట్ల మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం నాగరాజు నివాసానికి వెళ్లిన ఆయన సుశీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సుశీల ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని కొప్పుల ఈశ్వర్ తెలిపారు.



గొల్లపల్లికి వైకుంఠ రథం అందించిన మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి

గొల్లపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త):



మృతుల పార్థివదేహాలను వైకుంఠధామానికి తరలించేందుకు చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఆయన సోదరులు రూ.3 లక్షల వ్యయంతో తయారు చేయించిన స్టీల్ వైకుంఠ రథాన్ని గొల్లపల్లి గ్రామపంచాయతీకి అందజేశారు. తల్లిదండ్రులు గడ్డం చంద్రకళ, రాజారెడ్డిల జ్ఞాపకార్థం ఈ రథాన్ని వితరణగా అందించారు. శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ నల్ల నీరజ సతీష్‌రెడ్డి, గ్రామ పెద్దల సమక్షంలో రథాన్ని ప్రారంభించారు.గొల్లపల్లి మండల కేంద్రంలో మృతుల పార్థివదేహాలను వైకుంఠధామానికి తరలించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గుర్తించిన రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు పీసు తిరుపతిరెడ్డి, రంజిత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి వైకుంఠ రథం అవసరాన్ని వివరించారు. దీంతో రంజిత్‌రెడ్డి, రిటైర్డ్ ఎస్పీ రాజా రవీందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డిల ఆర్థిక సహకారంతో రథాన్ని తయారు చేయించి గ్రామపంచాయతీకి అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, కుల సంఘాల నాయకులు ముస్కు లింగారెడ్డి, భూమయ్య, రమేష్, వెంకటరమణ, లింగారెడ్డి, సంపత్, సత్యనారాయణ, కొమురయ్య, రత్నం, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

టీజీఎఫ్ఎస్ఎల్‌లో శాస్త్రీయ అధికారిగా ఎంపికైన హరీష్‌కు ఘన సన్మానం

గొల్లపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త):



తెలంగాణ పోలీసు శాఖ నేర పరిశోధన విభాగం ఫొరెన్సిక్ ల్యాబ్ లో (టీజీఎఫ్ఎస్ఎల్)లో శాస్త్రీయ అధికారిగా ఎంపికైన గొల్లపల్లి మండలం కేంద్రానికి చెందిన డా. చెవులమద్ది హరీష్‌ను పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు అంకం రవి మాట్లాడుతూ నేటి యువత డా. హరీష్‌ను స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, హరీష్ సాధించిన విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి అంకం సతీష్, ఉపాధ్యక్షులు ఎనగందుల సాయికృష్ణ,పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి చౌటపెల్లి తిరుపతి (బట్టల), సహాయ కార్యదర్శి చౌటపల్లి రఘునందం, చౌటపెల్లి తిరుపతి, ఎల్లె రాజు, యూత్ సభ్యులు అంకం గణేష్, అంకం రాజు, అంకం అరుణ్, చౌటపెల్లి రమేష్, ఆడెపు సంజీవ్, అడ్వకేట్ చిర్ర దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

◆మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ (ఎల్ ఎ), పునరావాసం-పునర్నిర్మాణం (ఆర్ అండ్ ఆర్) కోసం ప్రాధాన్యత ప్రాతిపదికన రూ.5 వేల కోట్లు సమకూర్చేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.ఇందులో ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన రూ.3 వేల కోట్ల విడుదల ప్రక్రియలో ఉందని తెలిపారు. నిధుల కొరత కారణంగా పూర్తికి చేరువలో ఉన్న ఏ సాగునీటి ప్రాజెక్టు కూడా నిలిచిపోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులపై శనివారం నిర్వహించిన సమగ్ర సమీక్షలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.భూసేకరణకు నిధులు అడగండి.. ఆలస్యం చేయొద్దుప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులను సాధారణ పరిపాలనా అంశాలుగా చూడకుండా అత్యంత ప్రాధాన్య అంశాలుగా తీసుకోవాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు.ఏ ప్రాజెక్టుకు ఎంత నిధి అవసరమో వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అవసరమైన ఆర్థిక అనుమతులు, టోకెన్లు పొందడంలో జాప్యం చేయవద్దని సూచించారు.ఇంజినీరింగ్ పనులు ఒకవైపు కొనసాగుతుండగానే సాధ్యమైన ప్రాంతాల్లో భూసేకరణ, భూ యజమానులకు పరిహారం చెల్లింపు, నిర్వాసిత కుటుంబాల పునరావాస ప్రక్రియను సమాంతరంగా చేపట్టాలని స్పష్టం చేశారు.ఇప్పటికే వేల కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించిన ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేసి వాటి ఫలాలను రైతులకు అందించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని ఉత్తమ్ తెలిపారు.మిడ్‌మానేరు ఎడమ కాలువకు మళ్లీ కదలిసుమారు నాలుగున్నరేళ్లుగా నిలిచిపోయిన మిడ్‌మానేరు ఎడమ కాలువ మిగులు పనులను తక్షణమే పునఃప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.పనులకు అడ్డంకిగా మారిన భూసంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. సవరించిన అంచనాలు సిద్ధం చేయడం, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, చట్టబద్ధ అనుమతుల సాధ!!నఇవన్నీ ఒకదాని తర్వాత మరొకటి కాకుండా సమాంతరంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు.ప్రక్రియల పేరుతో మరోసారి పనులు నిలిచిపోకుండా నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు.పత్తిపాకతో 2.40 లక్షల ఎకరాల ఆయకట్టుకు భరోసాపెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ప్రతిపాదించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఉత్తమ్ ఆదేశించారు.ఈ పథకం ద్వారా కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు కాకతీయ ప్రధాన కాలువలో డి83 నుంచి డి94 వరకు ఉన్న 2.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ధర్మపురి, చొప్పదండి, పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది.పత్తిపాక వద్ద 3 టీఎంసీలు లేదా 5 టీఎంసీల సామర్థంతో రిజర్వాయర్ నిర్మించే రెండు ప్రత్యామ్నాయాలను అధికారులు పరిశీలిస్తున్నారు.లైడార్ సర్వే, డేటా ప్రాసెసింగ్ ఇప్పటికే పూర్తయ్యాయని, బోర్‌హోల్ డ్రిల్లింగ్, ట్రయల్ పిట్స్, జియోటెక్నికల్ పరిశోధనలు కొనసాగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఆగస్టు నెలాఖరులోగా డీపీఆర్ సమర్పిస్తామని తెలిపారు.రోళ్లవాగు 96 శాతం పూర్తిజగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టుపైనా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఇప్పటికే ప్రాజెక్టు పనులు 96 శాతం పూర్తయ్యాయి.ప్రస్తుతం ఉన్న 0.250 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.949 టీఎంసీలకు పెంచి, స్థానిక పరీవాహక ప్రాంతం నుంచి లభించే నీటిని సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా చివరి ఆయకట్టులోని దాదాపు 15 వేల ఎకరాలకు సాగునీటి భరోసా కల్పించడం ప్రాజెక్టు లక్ష్యం.మూడు బండ్లు, సర్‌ప్లస్ వీర్, హెడ్ స్లూయిస్‌లతో సహా ప్రధాన నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయి. అయితే బండ్2లో కొంత భాగం అటవీ భూమిలో ఉండటంతో మిగిలిన పనులు అటవీ అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి.ప్రత్యామ్నాయ అటవీకరణకు అవసరమైన భూమిని ఇప్పటికే గుర్తించడంతోపాటు వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించిన మిటిగేషన్ ప్లాన్‌కు ఆమోదం లభించినట్లు అధికారులు వివరించారు. మిగిలిన అనుమతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రతి సమస్యకు 'యాక్షన్ పాయింట్'ప్రాజెక్టుల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక జాబితా సిద్ధం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు.ఏ ప్రాజెక్టులో ఏ సమస్య ఉంది? దాని పరిష్కారానికి ఎంత నిధి అవసరం? ప్రస్తుతం ఏ దశలో ఉంది? ఎప్పటిలోగా పరిష్కరిస్తారు? అనే అంశాలన్నింటినీ స్పష్టంగా నమోదు చేయాలని చెప్పారు.సమీక్షలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని, తదుపరి సమావేశం నాటికి వాటిపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని అధికారులకు స్పష్టం చేశారు.భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ లేదా అటవీ అనుమతుల కారణంగా ఏ సాగునీటి ప్రాజెక్టు నిలిచిపోయినా వెంటనే ప్రతిపాదనలు పంపండి. నిధులకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు మరింత ఆలస్యం లేకుండా నీరు అందించడమే మా లక్ష్యం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.సమీక్షలో నాలుగు జిల్లాల కలెక్టర్లతో పాటు ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్‌బాబు, నీటిపారుదల శాఖ జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కన్నీరు మాత్రమే కాదు... కొరివి కూడా పెట్టగలనని నిరూపించిన కూతురు..!

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

"కొడుకు పుడితే కొరివి పెడతాడు.. కూతురు పుడితే కన్నీరు పెడుతుంది" అనేది ఒకప్పటి సామెత. కానీ, కన్నపేగు బంధం ముందు ఆ పాత ఆచారాలు, సామెతలు తలవంచక తప్పలేదు. కొడుకు లేని లోటును తీరుస్తూ ఓ కుమార్తె తన కన్నతల్లికి స్వయంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన హృదయ విదారక ఘటన హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడ కాలనీలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే...ప్రతాపవాడ కాలనీకి చెందిన గోస్కుల సంపత్ అనిత దంపతులకు సుమారు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి శివాత్మిక, హరిప్రియ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంపత్ తల్లిదండ్రులు సైతం ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, అనిత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్నారు. సొంత ఇల్లు కూడా లేకపోవడంతో ఆ దంపతులు తమ ఇద్దరు చిన్నారి కుమార్తెలతో కలిసి అద్దె ఇంట్లోనే జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో చికిత్స పొందుతున్న అనిత పరిస్థితి విషమించి శుక్రవారం కన్నుమూశారు. కళ్లెదుటే తల్లి ప్రాణాలు విడవడంతో ఆ చిన్నారులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. అనంతరం అనిత పార్థివదేహాన్ని స్మశానవాటికకు తరలించారు. సాధారణంగా కొడుకు చేయాల్సిన అంతిమ సంస్కారాలను, కన్నతల్లి రుణం తీర్చుకునేందుకు కుమార్తె ముందుకొచ్చి స్వయంగా పూర్తి చేసింది.



కళ్లనిండా దుఃఖంతో తల్లికి తలకొరివి పెట్టి కొడుకు లేని లోటును తీర్చిన ఆ కూతురిని చూసి అక్కడున్న స్థానికులు, బంధువులు కంటతడి పెట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

కుంటను తలపిస్తున్న రోడ్డు

◗ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నక్కల పేట గ్రామంలో గాంధీ విగ్రహం సమీపన గల రోడ్డు చెడిపోయి, గుంతలు ఏర్పడగా, చిన్నపాటి వర్షానికే రోడ్డు కుంటను తలపిస్తుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు చెడిపోయి గుంతలు ఏర్పడగా చిన్నపాటి వర్షానికే గుంతలలో నీరు చేరుతుంది. అలాగే మూలమలుపు ఉండడంతో వాహనాలపై వెళ్ళే ప్రయాణికులకు మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ధర్మపురి నుండి నక్కల పేట గ్రామం మీదుగా దోనూరు, తీగలు ధర్మారం, బీర్పూర్ గ్రామాలకు వందలాదిమంది తమ వాహనాలపై వెళ్తుంటారు. నీరు నిలిచి ఉన్న గుంతల రోడ్డుతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉండడంతో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు

బీడీ కార్మికులు, వృద్ధులకు చేయూత పింఛన్లు మంజూరు చేయాలని బిజెపి ధర్నా

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



పట్టణంలో ఇటీవల మంజూరైన చేయూత పింఛన్లలో అర్హులైన బీడీ కార్మికులు, వృద్ధులకు పింఛన్లు మంజూరు చేయకపోవడాన్ని నిరసిస్తూ బీజేపీ మెట్‌పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ చౌరస్తాలో బీడీ కార్మికులు, బీజేపీ మహిళా కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణంలో బీడీ కార్మికులుగా జీవనం సాగిస్తున్న అనేక కుటుంబాలు వారి ఆదాయంపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ బీడీ కార్మికులు, వృద్ధులకు చేయూత పింఛన్లు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు జంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీష్, నూనె క్రాంతి, ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, కౌన్సిలర్లు బొడ్ల ఆనంద్, దొనికెల శిరీష, నవీన్, కోయల్కర్ స్రవంతి, లింగేశ్వర్, బొడ్ల వసుధ, నాగేష్, పుడుకారపు దివ్య, కిషోర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపల్లి కృష్ణమూర్తి, పట్టణ ఐటీ సెల్ కన్వీనర్ పాస్‌కంటి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సంకు ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కలాలి రాజిరెడ్డి, కొయ్యల లక్ష్మణ్, భోగ దత్తు, గుంటుక తల్లోజి భాస్కర్, హనుమన్లు, తిరుసుల అర్జున్, బొమ్మన రామస్వామి, పారిపెల్లి గంగాధర్, నరేష్, రజిని, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు భీమనాతి విజయ్, గుండవేని శేఖర్, నవీన్, గణేష్ తదితర బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

బోనమెత్తిన చిన్నారులు

మిలీనియం పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: జమ్మికుంట పట్టణంలోని మిలీనియం పాఠశాలలో శనివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు వేప కొమ్మలు చేత పట్టుకొని బోనాలు ఎత్తుకొని పోతరాజు విన్యాసాలతో సందడి చేశారు. మహంకాళి అమ్మవారి పాటలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 10న కరీంనగర్‌లో జరిగే జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



రైతు,సీఐటీయూ, వ్యవసాయ కార్మిక,సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 10న కరీంనగర్‌లో నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ జమ్మికుంట మండల కమిటీ కార్యదర్శి జక్కుల రమేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రైతులు,కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విద్యుత్ సంస్కరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధిని దెబ్బతీసే చట్టాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, కార్మికులు ఉపాధి భద్రత కోల్పోతున్నారని, వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న కరీంనగర్‌లో జరిగే జైలు భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని అయన పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ప్రత్యక్షంగా పోరాటాలలో పాల్గొంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, రావుల ఓదెలు, కోక్కర్ల మహేష్, సారయ్య,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

విద్య వ్యాపారం కాదు

బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జేకే డిమాండ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ప్రైవేట్ పాఠశాలలు తమ ఫీజుల వివరాలను తప్పనిసరిగా బహిరంగంగా ప్రకటించేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినదని, విద్య వ్యాపారం కాదని బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జేకే అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సంవత్సరాలుగా విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలపై బిఆర్ ఎస్వీ కొనసాగిస్తున్న నిరం తర పోరాటాలు, శాంతియుత ఉద్య మాల ఫలితంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, ఇది ఫీజుల పారదర్శకత దిశగా పడిన తొలి అడుగుగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. అయితే ఫీజుల వివరాలను ప్రదర్శించడం మాత్రమే సరిపోదని, ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచకుండా ప్రభుత్వం మరింత కఠినమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్య కోసం భరించలేని స్థాయిలో ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితిని నివారించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక "ఫీజుల నియంత్రణ, క్రమబద్ధీకరణ బిల్లు" ప్రవేశపెట్టాలని కోరారు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, దానిని వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారాన్ని మోపడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల వసూళ్లలో పూర్తి పారదర్శకత ఉండాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, విద్యా రంగంలో జవాబుదారీతనం, సామాజిక న్యాయం కోసం బలమైన చట్టాన్ని తీసుకురావాలని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా సాగుతున్న ప్రజాస్వామ్య పోరాటాలు, సమిష్టి గొంతుకలు ప్రభుత్వాలపై ప్రభావం చూపి అర్థవంతమైన మార్పును తీసుకురాగలవని ఈ పరిణామం నిరూపించిందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం జరిగే వరకు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చే వరకు బిఆర్ఎస్వీ పోరాటం కొనసాగుతుందని జేకే ఉద్ఘాటించారు.

నేడు జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి

వీణవంక, ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వము ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం కరీంనగర్లో జరిగే జైల్ భరో కార్యక్రమాకి మండలములోని రైతులు,వ్యవసాయ కార్మికులు,కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్,సి ఐ టి యు మండల ప్రధాన కార్యదర్శి పిల్లి రవి యాదవ్ లు అన్నారు.శనివారం వీణవంక వీణవంక మండల కేంద్రంలో జైలు భరో కరపత్రాన్ని సంపత్,రవియాద్ లు సి ఐ టి యు హామలీలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుక రావడం జరిగిందన్నారు. స్వేచ వాణిజ్యం పేరుతో ఇతర దేశాల నుండి 32 రకాల వస్తువులను దిగుమతి చేసుకునే ఒప్పందాన్ని నరేంద్ర మోడీ ఒప్పుకొని రైతులకు నష్టం కలిగే విధంగా చేశాడని విమర్శించారు.అందుకే దేశములో నీ రైతులు ,కార్మికులు,వ్యవసాయ కార్మికులను ఏకం చేసి సి ఐ టి యు ఆధ్వర్యంలో సమరశీల పోరాటాన్ని ఉధృతం చేసేందుకే ఈ జైలు భరో కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమములో నాయకులు వెంకటేష్, కొమురయ్య,మల్లయ్య,శంకర్ హమాలీ నేతలు శివ,రాజు,మర్రి రవి ,నాగరాజు,ఓదెలు ,తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక భరోసా

పురుషుల పొదుపు సమితి ఆసరా

సైదాపూర్, ప్రభాత వార్త:



స్థానిక సైదాపూర్ పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడిగా కొనసాగుతున్న బొంగోని రాజవీరు ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబానికి సమితి అండగా నిలిచింది. శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్ గౌడ్ చేతుల మీదుగా రాజవీరు కుమారుడు, నామినీ అయిన బొంగోని రమేష్‌కు పొదుపు నగదును అందజేశారు.

సామూహిక నిధి (1, 2) కింద రూ. 70,000, పొదుపుల రూపంలో రూ. 12,000, బోనస్‌గా రూ. 4,570 కలిపి మొత్తంగా రూ. 86,570 లను నామినీకి చెల్లించారు. కష్టకాలంలో ఉన్న సభ్యుడి కుటుంబానికి ఈ నిధులు ఆర్థిక భరోసానిచ్చాయి. ఈ కార్యక్రమంలో సంఘం పర్యవేక్షకులు భూపెల్లి రవీందర్, సమితి ఉపాధ్యక్షులు ముత్యాలు ఓదెలు, పాలకవర్గ సభ్యులు కోడెం సురేష్, దొనికెన మారుతి, అనగోని శ్రీనివాస్, వేముల కిషోర్, ఖమ్మం రమేష్, పైడిపెల్లి రమేష్, బత్తుల సదానందం, భూపెల్లి యశ్వంత్, బొల్ల అజయ్ కుమార్, సమితి గణకులు అనగోని వీరన్న, సంఘ గణకులు ముజ్జిగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా శ్రీరామ నామస్మరణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త: శ్రీరామ నామస్మరణతో సుల్తానాబాద్ పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ముచ్చింతల్‌లోని శ్రీరామానుజ సహస్రాబ్ది సమతా విగ్రహ క్షేత్రం నుంచి వచ్చిన శ్రీరామ హృదయ కలశానికి శనివారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయం నుంచి గ్రంథాలయం, పాత జెండా చౌరస్తా, శివాలయం, మున్సిపల్ కార్యాలయ చౌరస్తా మీదుగా శ్రీరామ హృదయ కలశంతో నగర సంకీర్తన నిర్వహించారు. భక్తులు భజనలు, భక్తిగీతాలు ఆలపిస్తూ శ్రీరామ నామస్మరణ చేయడంతో పట్టణ వీధులు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి.నగర సంకీర్తన అనంతరం శ్రీరామ హృదయ కలశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లారు. మహిళలు, భక్తులు 'శ్రీరామ.. శ్రీరామ..' అంటూ ఐదుసార్లు నామస్మరణ చేసి బియ్యం

బోనమెత్తిన చిన్నారులు

మిలీనియం పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; జమ్మికుంట పట్టణంలోని మిలీనియం పాఠశాలలో శనివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు వేప కొమ్మలు చేత పట్టుకొని బోనాలు ఎత్తుకొని పోతరాజు విన్యాసాలతో సందడి చేశారు. మహంకాళి అమ్మవారి పాటలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2026 లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట పట్టణంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి. రాజిరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధగాని రామకృష్ణ గౌడ్లను వారి కార్యాలయాల్లో కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు.దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయమైన గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సర్వేలో మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెలా ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని తెలిపారు.కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని చేసిన గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులు తదితర వివరాలను నమోదు చేస్తామని పేర్కొన్నారు. అలాగే జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్ ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా సేకరిస్తామని తెలిపారు.ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతం కావడానికి సహకరించాలని గుర్రం శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు గౌడ్, బిల్ కలెక్టర్ గుంటి సాయికృష్ణ, మెప్మా సెక్షన్ సిబ్బంది బండి రజిత, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గింజలను కలశంలో సమర్పించారు. కుటుంబ క్షేమం, ప్రజల సౌభాగ్యం, సమాజ శాంతి కోసం ప్రార్థనలు చేశారు.కార్యక్రమ కన్వీనర్లు సాదుల సుగుణాకర్, సునీత మాట్లాడుతూ.. ఇంటింటా ఆధ్యాత్మిక సంఘాల ఏర్పాటు, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు సమర్పించిన బియ్యం గింజలతో కూడిన శ్రీరామ హృదయ కలశాలను చిన్న జీయర్ స్వామివారు శ్రీరామచంద్రునికి అభిషేకం చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆయురారోగ్యాలు, శాంతి, సుభిక్షం కోసం ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా ప్రతినిధులు జువ్వాడి భాస్కరరావు, సుజాత, రాజు, అర్చకులు వినయ్ త్రిపాఠి, బిట్టు, కొల్లూరి జనార్ధన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిరక్ష్యంతోనే విద్యార్థులు మృతి

ప్రభుత్వం మృతుల కుటుంబాలను ఆదుకోవాలి
తక్షణ సహాయం అందజేయాలి మాజీ మంత్రి జీవన్ రెడ్డి
జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అధికారుల నిరక్ష్యంతోనే ఇద్దరు విద్యార్థుల మృతి చెందారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని టి ఆర్ నగర్ లో ఇటీవల కుంటలో పడి మరణించిన మాల్యాల ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థి సుశాంత్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారువారితో పాటు కౌన్సిలర్ దేవేందర్ నాయక్,సర్పంచులు శీలం సురేందర్, వంశీ నాయకులు సిరాజ్, రజనీకాంత్, సురేష్,తిరుపతి,బాబూమియ్య,జిలాని మైపాల్, తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారుజీవన్ రెడ్డి మాట్లాడుతూ... సుశాంత్ మరణం అధికారుల నిరక్ష్యంటి ఆర్ నగర్ కు చెందినటువంటి నిరుపేద గిరిజన కుటుంబం అరుదైనటువంటి శాఖ ఎరుకల పిల్లవాడు సుశాంత్ 4వ తరగతి మల్యాల ఎస్టి గురుకుల ఆశ్రమ పాఠశాలలో విద్యాబోధన పొందుతున్నాడు రెవెన్యూ అధికారులు బాధ్యతారహిత్యంగా స్కూల్ సమీపన ఉన్నటువంటి భీమన్న గుట్ట ఆ మట్టి అక్రమంగా తవ్వి తీయడం సాధారణంగా గుట్ట పుట్ట మట్టి తరలించాలి మట్టి తొలగించాలి అంటే పర్యావరణ శాఖ అనుమతి కావాలిపర్యావరణ శాఖ అనుమతి లేకుండా ఏ విధంగా కూడా గుట్ట మట్టిని తీయకూడదు తవ్వినట్టు అయితే అక్కడ సంబంధిత రెవెన్యూ శాఖ మైనింగ్ శాఖ కానీ బాధ్యత వహించాల్సి వస్తుందినర్సింగాపూర్ గుట్ట దశాబ్ద కాలం నుండి ఏ విధంగా అక్రమాలకు గురవుతుందో గమనిస్తున్నాం నర్సింగపూర్ గుట్ట సమీపంలో కూడా 4 సంవత్సరాల క్రితం గుంతలో పడి పిల్లాడు మరణించడం జరిగింది ఒక వైపు ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ ప్రధానం పర్యావరణం బాగుంటేనే ప్రకృతి వర్షాలు కురుస్తాయి వాతావరణం బ్యాలెన్సింగుగా ఉంచుతుందిహెలినో ఎందుకు వచ్చింది ఎకలాజికల్ ఇన్ బ్యాలెన్సెస్ పర్యావరణానికి విఘాతం కలిగించి గుట్టలు అన్ని చెట్లు తొలగిస్తున్నారుకేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పర్యావరణం యొక్క ప్రాధాన్యతను గుర్తించి గ్రామ గ్రామాన చెట్లు నాటడం కార్యక్రమం చేపట్టారుకెసిఆర్ చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభింప చేస్తే ఈ ప్రభుత్వం స్థానిక ప్రతినిధులు వారి స్వలాభం కోసం వారి అనుచరుల కోసం ఆర్థిక లబ్ధి కొరకు చూస్తుందిబాధ్యతగల ప్రజాప్రతినిధులు ఎవరైనా గాని ప్రభుత్వ ఆస్తులు పరిరక్షణ కాపాడడం ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేల ప్రధాన బాధ్యత గుట్టలు అన్ని తవ్వుకుంటూ పోతే సంబంధం లేనట్టు మీ బాధ్యత కానట్టు వదిలేస్తే మల్యాల భీమన్న గుట్ట కుంట ఏర్పాడి 4వ తరగతి పిల్లవాడు ఇద్దరు మరణించడం జరిగిందిఇది సాధారణ ప్రమాదంగా బావించడానికి వీలు లేదు ఇది సాధారణ ప్రమాదం కాదు అధికారుల నిరక్ష్యం అధికారులు బాధ్యత వహించాలి ఒక విదంగా హత్య నేరంగా భావించాలి మానవ



హక్కుల కమిషన్ హ్యూమన్ రైడ్ కమిషన్ దృష్టికి నేను తీసుకుపోవడం జరుగుతుంది చనిపోయిన పిల్లవాళ్ళు మన గిరిజన వర్గానికి చెందినవారు కాబట్టి ఎస్టీ కమిషన్ దృష్టికి కూడా తీసుకువెళ్తాం గిరిజన హక్కుల కమిషన్ దృష్టికి కూడా తీసుకెళ్తాంపర్యావరణానికి విఘాతం కల్పిస్తున్నారు కాబట్టి పర్యావరణ శాఖ దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరుగుతుందిఈ పిల్లవాడు కాదు భవిష్యత్తులో ఇలాంటి జరగకుండా చూడాలి అంటే దీనికి బాధ్యులపై చర్యలు తీసుకుంటే ఇటువంటి ప్రమాదాలు జరగవుగుట్టల అక్రమంగా తవ్వడం తోని ఇలాంటి ప్రమాదం జరిగిందిజిల్లా కలెక్టర్ గారిని ఇప్పటికైనా మీరు జిల్లాలో గుట్టల తవ్వకాలు నిలిపివేయండివరద కాలువ మట్టిని వియోగించండి గుట్టలను పర్యావరనాన్ని పరిరక్షించి జగిత్యాల జిల్లాలో మైనింగ్ మరియు రెవెన్యూ శాఖ దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన గాని వారికి బాధ్యత లేదుపర్యావరణ అనుమతులు లేకుండా అనుమతులు ఇచ్చే అధికారం అధికారులకు ఉన్నదా గౌరవ జిల్లా కలెక్టర్ పది సంవత్సరాల క్రితం గూగుల్ మ్యాప్ తీయండి ఎక్కడైనా గుట్టలు అన్ని గతంలో ఏ రూపంలో ఉండే ఇప్పుడు ఏ రూపంలో ఉన్నాయి వ్యత్యాసాన్ని గమనించండి దీనికి బాధ్యులపై చర్యలు తీసుకోవాల లేదా 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు కానీ శవాన్ని ముందు పెట్టుకొని దాన్ని చూస్తూ ఉండలేక తర్వాత హక్కుల కోసం పోరాటం చేద్దామని తాత్కాలికంగా విరమింప చేసుకోవడం జరిగిందిమీ కుటుంబానికి న్యాయం జరిగే విదంగా అలాగే పిల్లల విద్యతో పాటు అన్ని విధాల మీకు తోడుగా ఉంటా దీనికి బాధ్యులపై చర్యలు తీసుకునే విదంగా మానవ హక్కుల కమిషన్ హ్యూమన్ రైడ్ కమిషన్కు ఎస్టి కమిషన్కు నివేదిస్తా మీ కుటుంబానికి అండగా నిలుస్తాను అని అన్నారునర్సింగపూర్ మరియు టి ఆర్ నగర్ లో రోడ్ సౌకర్యం కల్పించడం జరిగింది కానీ ఇప్పుడు వాటిని ప్యాచ్ వేసే పరిస్థితి లేదుఅందరికి పట్టాలు ఇచ్చి మీటర్ ఇప్పించి ఇల్లు నిర్మాణం చేపట్టడం జరిగిందిటి ఆర్ నగర్ లో ఉన్న గుడిసెలో ఉన్న వారి అందరికి ఇంటి నిర్మాణం చేపట్టాలిసుశాంత్ కుటుంబానికి టి ఆర్ నగర్ లోనే పట్టా ఇప్పించి ఇంటి నిర్మాణానికి 6 లక్షల రూపాయలు అందించాలి అని అన్నారు.

స్వీట్లపై బెస్ట్ బిఫోర్ తప్పనిసరి

- నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి
- సామాజికవేత్త బాస ప్రకాష్
జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:



స్వీట్ల విక్రయాల్లో వినియోగదారుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్యాక్ చేయని స్వీట్లపైనా బెస్ట్ బిఫోర్ తేదీని తప్పనిసరిగా ప్రదర్శించే నిబంధనలను కఠినంగా అమలు చేయాలని లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత, సామాజికవేత్త బాస ప్రకాష్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరుల విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భాస ప్రకాష్ మాట్లాడుతూఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) 2020 సెప్టెంబర్ 25న జారీ చేసిన నిబంధనల ప్రకారం స్వీట్ల విక్రయాల్లో బెస్ట్ బిఫోర్ తేదీని వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాల్సి ఉందన్నారు. అయితే ఈ నిబంధనలు అమల్లోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని అనేక స్వీట్ షాపుల్లో నిబంధనలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.స్వీట్లు ఎంతకాలం వరకు వినియోగానికి సురక్షితంగా ఉంటాయో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందన్నారు. అందువల్ల స్వీట్ షాపుల నిర్వాహకులు తప్పనిసరిగా బెస్ట్ బిఫోర్ తేదీని ప్రదర్శించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా స్వీట్ షాపుల్లో ప్రత్యేక తనిఖీ కార్యక్రమాలు నిర్వహించి నిబంధనల అమలును పర్యవేక్షించాలని సూచించారు.ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలను ఉల్లంఘించే ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006 ప్రకారం తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.. ప్రజా ఆరోగ్యం, వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా ఈ ముఖ్యమైన భద్రతా నిబంధనలను దేశవ్యాప్తంగా ఏకరీతిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ అంశంపై దేశవ్యాప్తంగా ఉన్న 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఫుడ్ సేఫ్టీ కమిషనర్లకు లేఖలు పంపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారుల భద్రతకు సంబంధించిన ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేసేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ తగిన చర్యలు తీసుకుంటుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

చెప్యాలలో వరుస దొంగతనాలు

బంగారం, వెండి, నగదు అపహరణ
కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రెండు ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమానులు లేని సమయంలో తలుపుల గొళ్లాలను కట్ చేసి లోపలికి ప్రవేశించిన దుండగులు బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదును అపహరించుకెళ్లారు.చెప్యాల గ్రామానికి చెందిన బరిగె కొమురయ్య (52) ఇంట్లో లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపులకు వేసిన గొళ్లాలను కట్ చేసి లోపలికి ప్రవేశించి బీరువాలో దాచిన ఒక తులం బంగారం, 20 తులాల వెండి, రూ.30 వేల నగదును దొంగిలించి పరారయ్యారు. అదే గ్రామానికి చెందిన పల్లె కవిత (38) ఇంట్లో కూడా ఇదే రాత్రి చోరీ జరిగింది. ఇంటి యజమానులు లేని సమయంలో ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు ఐదు తులాల వెండి పట్టగొలుసులు, రూ.8 వేల నగదును అపహరించుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. రెండు ఘటనలపై బాధితుల ఫిర్యాదుల మేరకు కొడిమ్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు వివిధ కోణాల్లో విచారణ చేపట్టారు. గ్రామంలో జరిగిన వరుస చోరీలతో స్థానికంగా ఆందోళన నెలకొంది

వికలాంగుల సహాయ ఉపకరణాల కై శిబిరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా మహిళా,శిశు,వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో దివ్యాంగులకు అవసరమైన సహాయక ఉపకరణాల గుర్తింపు కోసం ఈ నెల 12,13 తేదీల్లో ప్రత్యేక అంచనా శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనాలు,కృత్రిమ అవయవాలు,చేతి కర్రలు,వినికిడి పరికరాలు అందించేందుకు ఈ శిబిరాల్లో అవసరాలను అంచనా వేస్తారని పేర్కొన్నారు.జగిత్యాల నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులకు ఆగస్టు 12న స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో,కోరుట్ల నియోజకవర్గానికి చెందిన వారికి ఆగస్టు 13న కోరుట్ల ఐలాపూర్ రోడ్‌లోని సిఎంఎస్ గార్డెన్‌లో శిబిరాలు జరుగుతాయి.సంబంధిత నియోజకవర్గాల దివ్యాంగులు మాత్రమే ఆయా తేదీల్లో హాజరుకావాల్సి ఉంటుంది.శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు,యుడిఐ డి కార్డు లేదా నమోదు వివరాలు,రేషన్ కార్డు, దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. అర్హులైన దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాతీయస్థాయి యోగ పోటీలలో దేవుని తండా విద్యార్థిని ప్రతిభ

చందుర్తి, ప్రభాతవార:

చందుర్తి మండలంలోని దేవుని తాండాకు చెందిన భూక్య చైత్రహాసిని జాతీయ స్థాయియోగా పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో నిలిచింది. దేవుని తాండాకు చెందిన భూక్య అగన్ లాల్ కుమార్తె అయిన చైత్రహాసిని, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదువుతుంది. ఇటీవల జరిగిన సీఐ ఎస్సీఈ జోనల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ యోగా పోటీల్లో 2 స్వర్ణ పతకాలు, 1కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ ఎమరాల్డ్ హైట్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన సిఐఎస్సీఈ నేషనల్ లెవెల్ యోగా ఛాంపియన్ షిప్లో తెలంగాణ యోగా జట్టుకు చైత్రహాసిని కెప్టెన్గా ప్రాతినిధ్యం వహించింది. భవిష్యత్తులో యోగా విభాగంలో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తెస్తానని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. చైత్రహాసిని సాధించిన ఈ గొప్ప విజయం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



రైతుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి
బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:

బోయిన్ పల్లి మండలంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రైతులకు అనేకమైన హామీలు ఇచ్చిందని కానీ వాటిని నేడు నెరవేర్చడం లేదని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా డిఏపి బస్తాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సరిపడా యూరియా, డిఏపిలను అందుబాటులో ఉండే విధంగా నిరంతరం పనిచేయాలని కోరారు.

ఆర్నకొండ విండో చైర్మన్ పదవిపై అంతర్మథనం లో కాంగ్రెస్ కార్యకర్తలు

-జంప్ జలానీలకు ఇస్తారని ప్రచారం

-నేర చరిత ఉన్నవారికి ఇచ్చే విషయంలోఎమ్మెల్యే పారదర్శకంగా వ్యవహరిస్తారా?

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలోని ఆర్నకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నామినేటెడ్ పదవి విషయంలో పార్టీని నమ్ముకొని, ముందుకు వెళ్తున్న వారికే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఆర్నకొండ పరిధిలో జనరల్ కేటగిరికి చెందిన నాయకులు ఎక్కువగా ఉండటంతో బీసీ వర్గానికి ఇస్తారన్న ప్రచారం కొనసాగుతుండడంతో పార్టీ సీనియర్ నేతలు అంతర్మథనం లో కొట్టుమిట్టాడుతున్నారు. ముఖ్యంగా నేర చరిత ఉన్నవారికి ఇస్తారని ప్రచారం విస్తృతంగా కొనసాగుతుండడంతో కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. అయితే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాత్రం పార్టీ కోసం పనిచేసిన వారికే ఇస్తారన్న దృఢ సంకల్పం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉన్నప్పటికీ సదరు జంపు జిలాని వ్యక్తులు మాత్రం తమకే వస్తుందన్న ప్రచారాన్ని కొనసాగిస్తుండడంతో పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు ఎమ్మెల్యే కట్టబెడతారన్న ప్రచారం ప్రజల్లో ఉంది. ముఖ్యంగా అధికార పార్టీ ఏదైనా ప్రతిపక్షంలో ఉన్న పలువురు మాజీలు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని ఒకరిద్దరి మద్దతుతో ఎమ్మెల్యే వద్ద ఆధిపత్యం చెలాయిస్తున్నారన్న ప్రచారం ఉంది. సదరు మాజీ అధికారంలో ఉన్న పార్టీలో పదవి పొంది తిరిగి అధికారం పొందిన పార్టీలోకి మారడం ఖాయం అన్న ప్రచారం కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో అన్నీ తెలిసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పార్టీ కోసం పనిచేసే వారికి బట్ట కడతారన్న అభిప్రాయం కాంగ్రెస్ నేతలు కొనసాగుతోంది. బిసి నాయకుడు లేడని అపోహతో జంపు జలానికి కట్టబెడితే తిరిగి అదే పార్టీలోకి వెళ్లడం ఖాయం అని నాయకులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కులాల వారీగా సమీకరణ చేయకుండా యోగ్యులైన వారికి పార్టీని వీడని వారికి, పార్టీ కోసం పనిచేసిన వారికే ఆర్నకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవిని ఇవ్వాలన్న అభిప్రాయం వెలువడుతుంది. ఏది ఏమైనప్పటికీ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం యోగ్యులకే పట్టం కడతారు తప్ప నేర చరిత్ర, ఒంటెద్దు పోకడ ఉండి పదవి పొందిన తర్వాత కార్యకర్తలను దూరం పెట్టే వారిని ఎంపిక చేయరని కాంగ్రెస్ కుటుంబం ఆశాభావం వ్యక్తం చేస్తుంది.

గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త

వ్యవసాయ సాగులో ఉన్న సమస్యలను, వాటిని అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చందుర్తి మండల కేంద్రంతోపాటు ఆతిరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోగ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంగ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించారు. బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సుని (పీఆర్ఏ) రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామ రైతుల నుండి సమాచారం సేకరించారు. గ్రామం సామాజిక, వనరుల పటాన్ని గీసి వివరించారు. వ్యవసాయ కాలచక్రం, మాత్రిక్స్ ర్యాంకింగ్ , చపాతీ పాఠం, సీజనల్ కేలండర్‌తోపాటు వివిధ రకాల పంటల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ లు మల్లేశం, సత్తయ్య సైంటిస్ట్ బాబు జగ్జీవన్ రాం వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రైతులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.వ్యవసాయ సాగులో ఉన్న సమస్యలను, వాటిని అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలపై వివరించారు

గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు కు ఆర్థిక సాయం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

బోయిన్ పల్లి,(ప్రభాత వార్త)



బోయిన్ పల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గజ్జల శ్రీనివాస్ ఇటీవలి కాలంలో గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి బోయిన్ పల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రెస్ క్లబ్ సభ్యులు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, గడ్డం తిరుపతి పాల్గొన్నారు.

పంచాయతీలకు "షాక్". గ్రామపంచాయతీలకు గుది బండగా విద్యుత్ బిల్లులు

- కోనరావుపేటలో రూ.5కోట్ల 91లక్షల బకాయి బిల్లులు
- నిధుల లేమితో చెల్లింపులలో జాప్యం
- పారిశుద్ధం, వీధిదీపాలు, తాగునీటిపై ప్రభావం
- అభివృద్ధి పనులకు అవరోధం
- బకాయిలు చెల్లించమంటూ సర్పంచ్‌ల తీర్మాణం
- ప్రత్యేక నిధులు విడుదల చేయాలని డిమాండ్

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీలకు విద్యుత్ బకాయిల షాక్ తగులుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు విద్యుత్ బిల్లు కోసం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో బకాయిలు చెల్లించకపోవడంతో గుదిబండగా మారుతోంది. తద్వారా గ్రామాల్లో పారిశుద్ధం, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, పంచాయతీ కార్యక్రమాలు ఇతర అవసరాల కోసం వినియోగిస్తున్న విద్యుత్ బిల్లులు ప్రతియేటా పెరుగుతుండడంతో అదనపు భారంగా తయారైంది. గతంలో సర్పంచ్‌లు చేసిన పలు అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో గ్రామపంచాయతీల నిర్వహణ భారంగా మారింది. కోనరావుపేట మండలంలో గ్రామపంచాయతీల విద్యుత్ బకాయిల బిల్లులు రూ.5.91లక్షల కోట్ల మేర బకాయిలు పడ్డాయి. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నిధులు ఆలస్యంగా విడుదల కావడం పంచాయతీలకు సొంత ఆదాయం తగ్గడంతో నిర్వహణ వ్యవహారాలు పెరిగి విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించకుండా బకాయిలు పడ్డారు. విద్యుత్ బకాయిల కారణంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇప్పటికే సర్పంచ్‌లు పదవి కాలం చేపట్టి నెలలు గడుస్తున్న నిధులు సక్రమంగా రాకపోవడంతో పలు అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. దీనికి తోడు విద్యుత్ బకాయిలు చెల్లించాలని సర్పంచ్‌లపై అదనపు భారం మోపడంతో లబోదిబోమంటున్నారు.విద్యుత్ బకాయిలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తే తప్ప విద్యుత్ బకాయిలు చెల్లించబోమని సర్పంచ్‌లందరూ ఎంపీడీవోకు వినితిపత్రం అందజేశారు. ఇప్పటికైన గ్రామపంచాయతీల బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలని సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు. ఇక మండలంలో ఎక్కువ విద్యుత్ బకాయిలు ఉన్న గ్రామపంచాయతీ కోనరావుపేట రూ.62లక్షలు ఉండగా తక్కువ బకాయిలు ఉన్న గ్రామపంచాయతీగా మంగళ్లపల్లి రూ.1.86లక్షలుగా ఉంది.

ఏళ్లుగా పేరుకు పోయిన బకాయిలివి..

మంతెన గీతాంజలి, సర్పంచ్, వేంకట్రావుపేట



ఏళ్లుగా పేరుకుపోయిన బకాయిలను ఎలా చెల్లించాగలుగుతాం. అరకొర ప్రభుత్వం విడుదలన చేసిన నిధులు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య, తాగునీటి ఇతర పనులకు వినియోగించడానికే నిధులు సరిపోవడం లేదు. ఏళ్లుగా పేరుకుపోయిన విద్యుత్ బకాయిలు చెల్లించలేం. ప్రభుత్వమే విద్యుత్ బకాయిలను చెల్లించాలి.

అభివృద్ధి పనులకే సరిపోవడం లేదు..



మిర్యాలకర్ బాలాజీ,
సర్పంచ్, ధర్మారం.

మా ఊరికి కరెంటు బిల్లు లక్షల రూపాయాల్లో ఉంది. ఆర్థిక సంఘం నిధులు గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగించడానికే సరిపడలేదు. ప్రభుత్వ మే ప్రత్యేక నిధులు విడుదల చేసి పేరుకుపోయిన విద్యుత్ బకాయిలను చెల్లించాలి.

వరద కాలువలో రైతుల కరెంటు మోటార్ల వైర్ల చోరీ

మల్యాల, ప్రభాతవార్త:



ఆగస్టు 8 మల్యాల మండలం లోని రామన్నపేట, గొల్లపల్లె గ్రామాలకు చెందిన రైతులు సాగునీటి కోసంసమీప వరద కాలువకు అమర్చుకున్న వ్యవసాయ కరెంటు మోటార్ల కు చెందిన విద్యుత్ తీగలను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు, రెండు గ్రామాలలోని 15 మంది రైతులకు చెందిన మోటార్లకు అమర్చిన విద్యుత్ వైర్లను కత్తిరించి ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు, దీనివల్ల ఒక్కో రైతుకు సుమారు రూ.10 వేల నష్టం వాటిల్లినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు , ప్రతి సీజన్ లో వరద కాలువ వద్ద ఏర్పరచుకున్న కరెంటు మోటార్ల వైర్ల ను దుండగులు ఎత్తుకెళుతున్నారని రైతులు తెలిపారు, సంఘటనపై శనివారం పోలీసులకు సమాచారం అందించడంతో మల్యాల పోలీసులు విచారణ చేపట్టారు, పోలీసులు వైర్ల దొంగతన పట్ల వేగంగా దర్యాప్తు చేసి దొంగతనానికి పాల్పడ్డ వారిని పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలనిరైతులు కోరారు,

సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో అలరించిన మెహందీ పోటీలు

చొప్పదండి,ప్రభాతవార్త:



సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీ, మెహందీ పోటీలను ఉత్సాహంగా నిర్వహించగా ఎంతో ఆలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను, సృజనాత్మకతను ప్రదర్శించారు.ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో విద్యార్థులు వివిధ పాత్రలు, సంప్రదాయ వేషధారణలు, ప్రత్యేక సందేశాలను ప్రతిబింబించే దుస్తులతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆషాఢ మాసం లో మెహందీకి ఉన్న ప్రత్యేకత, మన భారతీయ సంప్రదాయాల్లో దాని ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సంప్రదాయాల పట్ల అవగాహనను పెంపొందిస్తాయని తెలిపారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు.

భీమన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం

- కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజలు, చండీ హోమంతో భక్తుల ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:

వరుస సెలవు దినాలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తజనం పోటెత్తారు. మూడు రోజులు సెలవలు రావడంతో ఆలయంలో భక్తులు కిక్కిరిసిపోయారు. సెలవు రోజులను పురస్కరించుకొని జిల్లాతోపాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు భీమేశ్వర స్వామివారి ఆలయానికి తరలివచ్చారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ముందుగా శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్యంగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించడంతోపాటు అభిషేకాలు, అన్నపూజలు, సత్యనారాయణ వ్రతం, నిత్య కళ్యాణం, చండీ హోమం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ పెరగడంతో అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం, పూజా కార్యక్రమాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఆలయ సిబ్బంది నిరంతరం భక్తులకు అందుబాటులో ఉంటూ అవసరమైన సేవలను అందించారు. వరుస సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీ ఉన్నప్పటికీ, ఆలయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు చేయడంతో భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.